

## మురళీకృష్ణుడి అవతారంలో మురిపించిన
# యాదగిరీషుడు

- కొండపై వివిధ ప్రారంభోత్సవాలు చేసిన ప్రభుత్వ విఫ్ ఐలయ్య
- వేలాది సంఖ్యలో దర్శించుకున్న భక్తజనం

16లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 16, మార్చి 2024 | 16 పేజీలు



## భువనగిరి టిక్కెట్
# టెన్షన్.. టెన్షన్...!

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిపై మరింత కసరత్తు
- తొలివిడత పెండింగ్‌లోపెట్టిన అధిష్టానం
- ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ



**భువనగిరి, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో నలుగురు ఎంపీ అభ్యర్థులలో తొలి జాబితా వెలువడినా అందులో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం టిక్కెట్ ప్రస్తావన లేకపోవడంతో ఆశావాహుల్లో టిక్కెట్ టెన్షన్ నెలకొంది. కాక ఈ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు గట్టి పట్టు ఉండడంతో వారి కుటుంబం నుంచి భువనగిరి ఎంపీగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని అధిష్టానం వద్ద గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో జనగామ అసెంబ్లీ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం హవా కొనసాగి కాంగ్రెస్ పార్టీకు చెందిన అభ్యర్థుల ఘనవిజయం సాధించారు. దీంతో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామనే ధీమా క్యాడర్‌లో ఉంది. దీంతో అధిష్టానం సైతం ఇక్కడ గెలుపు గ్యారెంటీ అనే నమ్మకంతో అభ్యర్థి ఎంపికకు మరింత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

2 లో..



## నా బలం...బలగం
# బ్రాహ్మణ వెల్లెంల గ్రామమే

- కన్న తల్లిని, పుట్టిన ఊరిని ఎన్నటికీ మరువను
- తల్లి జన్మనిస్తే..ఊరు రాజకీయ భవిష్యత్తునిచ్చింది
- పారిశుద్ధ్య కార్మికులతో సహపంక్తి భోజనం
- బ్రాహ్మణ వెల్లెంలను మొడల్ విలేజ్‌గా రూపొందిస్తా...కోమటిరెడ్డి

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త :** తన స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లెంల గ్రామాన్ని సోలార్ విలేజ్‌గా ఏర్పాటు చేసి మొడల్ విలేజ్‌గా రూపొందిస్తానని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని తన స్వగ్రామమైన బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి 67 కోట్ల నిధులతో చేపట్టన్ను రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.మంత్రిగా తమ గ్రామానికి వచ్చిన కోమటిరెడ్డికి గ్రామప్రజలు, స్థానిక నాయకులు ఎంతో ఆనందోత్సాహాలతో ఎండను కూడా లెక్క చేయకుండా ఘన స్వాగతం పలికారు.

2వ పేజీలో...




## ఆదర్శ పాఠశాలల కమిటీల
# ఏర్పాటుకు చర్యలు

- విద్యార్థుల పెంపుపై దృష్టి
- పాఠశాలలను పర్యవేక్షించనున్న కమిటీలు
- మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రణాళికబద్ధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, జీవో విద్యార్థులు ఉన్న పాఠశాలలను సైతం నడపాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్ని భర్తీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వ పాఠశాలలేని గ్రామం ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది.

2లో...

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. 16వ పేజీలో...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

16లో...

# నా బలం...బలగం బ్రాహ్మణ వెల్లెంల గ్రామమే



మొదటి పేజీ తరువాయి

నల్లగొండ నుండి బ్రాహ్మణ వెల్లెంల, బ్రాహ్మణ వెల్లెంల నుండి చిట్యాల వరకు మరియు బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నాలుగు లైన్ల రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులతో మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో కాంగ్రెస్ పారీ టజెండాను ఆవిష్కరించి జేజేలు పలికారు. మంత్రిగా తన స్వగ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.తన రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన గ్రామ ప్రజలే తన బలం బలగమని వారికి ఎంత చేసినా తక్కువేనని , ఎటువంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.యువనాయకునిగా ప్రజల సేవకు అంకిత భావంతో పని చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు మొదటి శంకుస్థాపన అని అన్నారు.10 సంవత్సరాలు పూర్తయినా కేసీఆర్ బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లిప్తంగా వ్యవహరించి రైతులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే కోమటిరెడ్డి సోదరులకు పేరువస్తుందనే ఇటువంటి చర్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు.గల్లీలో బతుకమ్మ అంటూ ఆడిస్తూ ఢిల్లీలో లిక్కర్ స్కామ్‌లు చేసిన ఘనత ఉన్న పార్టీ నుండి ఒక్కొరుగా నాయకులు దూరమవుతున్నారని, త్వరలో బిఆర్ఎస్ పూర్తిగా ఖాళీ అవుతుందని జోస్యం పలికారు.వచ్చే వర్షాకాలం నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.ప్రతి ఇంటి సమస్యను తన సొంత సమస్యగా తీర్చుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన అనేకమంది ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.30 సంవత్సరాలుగా , ఇంత ఎండలో కూడా తన కోసం వచ్చినందుకు, ఘనమైన స్వాగతం పలికినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.సోలార్ ప్రాజెక్టుకు గ్రామాన్ని ఎంపిక చేయడంతో పాటు ఎన్నికల అనంతరం ప్రతీక్ పేరుమీద లైబ్రరీ ఏర్పాటు చేస్తానని , ప్రతి మహిళా సంఘానికి కోటి రూపాయల ఆర్థిక సహకారాన్ని అందిజేస్తానని అన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఇందిరమ్మ పాలనకు మార్గం సుగమం





చేయాలని కోరారు.జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుండి కూడా నిధులను తీసుకువచ్చి జిల్లాను ఆదర్శవంతంగా తర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి తన స్వగ్రామంలో ఇన్ని అభివృద్ధి పనులను ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టుకు అధిక నిధులు అందించడంతో పాటు ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువకు కూడా నిధులు కేటాయించాలని, నార్కట్‌పల్లి బస్‌డిపోను పున: ప్రారంభించాలని, వివిధ గ్రామాలలోని రోడ్లకు నిధులు కేటాయించాలని కోమటిరెడ్డిని కోరారు.అనంతరం గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు.కర్యాక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు, అధికారులు , పార్టీ నేతలు, కార్యకర్తలు, కోమటిరెడ్డి అభిమానులు , గ్రామస్థులు పాల్గొన్నారు.



# భువనగిరి టిక్కెట్ టెన్షన్ ...! టెన్షన్...!

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 8న వెలువడిన జాబితాలోనే భువనగిరి ఎంపీ అభ్యర్థిని ప్రకటిస్తారని అంతా భావించారు. రాష్ట్రంలో నాలుగు స్థానాల్లోనే అభ్యర్థులను ప్రకటించి ఈ స్థానాన్ని పెండింగ్‌లోనే ఉంచారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే ముందే ఈ నెల 11న కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తర్వాతనే భువనగిరి టిక్కెట్‌పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. బూర నర్సయ్యగౌడ్ 2014 నుంచి 2019 వరకు బీఆర్ఎస్ నుంచి భువనగిరి ఎంపీగా పనిచేశారు. భువనగికి స్థానానికి టిక్కెట్ ఖరారు చేయని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2009,2019లో గెలుపొందిన కాంగ్రెస్ మరోసారి విజయంపై కన్నేసింది. భువనగిరి ఎంపీ స్థానానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి పేర్లను బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన బంధువులకు భువనగిరి ఎంపీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే అధిష్టానం రాజగోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులకు లేదా ఆయన సూచించిన మరొకరికి ఎంపీ టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కాగా కాంగ్రెస్ నుంచి టిక్కెట్ కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు మరికొందరు నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. బీజేపీ భువనగిరి నుంచి బీసీ అభ్యర్థి, గౌడ సామాజికవర్గానికి చెందిన డా.బూరనర్సయ్యగౌడ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో పాటు అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీలు ఆలోచనలో పడ్డాయి. అక్కడ బీసీ అభ్యర్థిని పోటీలో నిలుపాడా .. బీసీ అభ్యర్థిని నిలపాలా అన్న ఆలోచనల్లో కాంగ్రెస్ పార్టీ పడింది. ఇక్కడ ఎవరికి టిక్కెట్ ఇస్తారన్నది మరో 2 రోజుల్లో తేలనుంది.

## ఘనంగా గోమాత పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శు క్రవారం గోమాతకు గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్య క్రమం చేశారు. అనంతరం పోరెడ్డి అప్పిరెడ్డి విజయ దంపతులు గోశాలకు 64 గడ్డిమోపులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాల ం, మాడుగుల లింగయ్య, యరగాని గురవయ్య, ఎలమంచమ్మ లక్ష్మి, రమణ, భాగ్యలక్ష్మి, నాగమణి, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్, భక్తులు కొత్త ప్రవీణ్‌కుమార్‌గుప్త, సాయికృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్, మంత్రులు ఉత్తమ్, పొంగులేటిలను కలిసి జ్ఞాపికలను అందజేసిన మోతీలాల్



పాలకవీడు మార్చి 15 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని సె క్రటేరియట్‌లో గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు, బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఆయా ఛాంబర్లలో వేరువేరుగా కలిసి జ్ఞాపికలను అందజేశారు. పాలకీడు మండలంలో రూ.33.83 కోట్లతో నిర్మించనున్న బెట్టెతండా ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతానికి విచ్చేసి రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన మంత్రులకు, శాసనసభ స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్‌నాయక్, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్‌నాయక్, పాలకీడు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌వి.సుబ్బారావు, కొణతం చినవెంకటరెడ్డి, నేరేడుచర్ల పట్టణ కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణకై ఈ కమిటీలు పనిచేయనున్నాయి. విద్యార్థుల హాజరు శాతం ఉపాధ్యాయులు సక్రమంగా విధులను నిర్వహిస్తున్నారా .. లేదా .. తదితర అంశాలను ఈ కమిటీలు పర్యవేక్షించనున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంతో ఆయా జిల్లాల పరిధిలో కలెక్టర్‌లు, విద్యాశాఖ అధికారులు కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. కమిటీలు ఏమి చేయాలనే విషయాన్ని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు పాఠశాలలకు మంజూరైన నిధులను సక్రమ వినియోగానికి సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారు. మధ్యలో బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు ఈ కమిటీలు పనిచేయాల్సి ఉంటుంది. ఆర్థిక లాభాదేవీలకు సంబంధించి తీర్మానం చేయాల్సి ఉంటుంది. పాఠశాలల పనుల కోసం ఉపాధి హామీ ప్రత్యేక అభివృద్ధి నిధులతో పాటు ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిధులను వీటికి వెచ్చించాలని సూచించారు. పనుల నిర్వహణ పర్యవేక్షణకు సంబంధించి ఆయా పనుల విలువలో మూడు శాతం నిధులను సర్వీసు ఛార్జీల రూపేనా కమిటీలకు జిల్లా కలెక్టర్‌లు చెల్లిస్తారని పేర్కొన్నారు. పాఠశాలల్లో కల్పించాల్సిన సౌకర్యాలను వేసవి సెలవుల్లోనే పూర్తిగావించి పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు పర్యవేక్షించే, నిర్వహించే పనులను ఎంవోఎన్‌బీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో జిల్లా కలెక్టర్‌లు, డీఈవోలు, ప్రధానోపాధ్యాయులు, సాంకేతిక సంస్థల అధికారులు పర్యవేక్షిస్తారు. పాఠశాల విద్యాకమీషనర్ సమీక్షించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతారు. విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. పాఠశాల సమీపంలోని మహిళా సమాఖ్య అధ్యక్షరాలిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలిగా ఎన్నుకుంటారు. ప్రతి సంవత్సరం రొటేషన్ పద్ధతిలో కమిటీల నియామకాలు జరుగుతాయి. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు ప్రత్యేక ఖాతాను ప్రారంభిస్తారు. అధ్యక్షురాలు, హెడ్మాస్టర్‌కు ఉమ్మడి చెక్‌పవర్ ఉంటుంది. 1 నుంచి 10వ తరగతి వరకు జరిగే ముగ్గురు విద్యార్థుల తల్లులను కమిటీ అధ్యక్షురాలు, ప్రధానోపాధ్యాయుడు మెంబర్ కన్వీనర్ రొటేషన్ పద్ధతిలో నియమిస్తారు. ఈ కమిటీలో కూడా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు పాటిస్తారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన వారే ఈ కమిటీల్లో రెండు సంవత్సరాల పదవి కాలానికి ఎన్నికవుతారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షిస్తారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులను కుట్టించేందుకు విద్యాశాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్‌లు, పాఠశాలలకు అవసరం అయిన పనుల నిమిత్తం నిధులు మంజూరు చేస్తారు. క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షణకు అధికారులు ఉంటారు. పనులు సకాలంలో పూర్తి గావించేందుకు కమిటీలు, అధికారులు, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. పాఠశాలల్లో విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు గాను చర్యలు తీసుకుంటారు. రూ.25వేల వరకు టెండర్ లేకుండానే పనులు చేపట్టవచ్చు. అంతకంటే ఎక్కువ మొత్తంలో పనులు చేపట్టాలంటే జిల్లా సమాఖ్యలు, కలెక్టర్‌లకు ఈ కమిటీలో నివేదించాల్సి ఉంటుంది. చేపట్టిన పనులను ఎంబీలలో నమోదు చేయాలి. పనులు పూర్తి అయినట్లు ప్రధానోపాధ్యాయులు ధృవీకరించిన తరువాతనే బిల్లులు చెల్లిస్తారు. రూ.30లక్షల వరకు చేపట్టే పనులకు నిధులు డీఈలు మంజూరు చేస్తారు. ఏది ఏమైనప్పటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడనున్నాయి. కమిటీలు కూడా సమర్ధవంతంగా పనిచేయాల్సి ఉంటుంది. సాధ్యమైనంత తొందరలో కమిటీల ఎంపిక పూర్తి గావించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌ను ఘనంగా సన్మానించిన విలేకరులు

నాగార్జునసాగర్, మార్చి 15, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎన్నికైన మద్దాల భానుకు స్థానిక టియుడబ్ల్యూజే విలేకరులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లికార్జున రావు, శ్యామ్ కుమార్, అప్పారావు, గోపి ఉన్నారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన మద్దాల బాను మరిన్ని బాధ్యతలను చేపట్టాలని అన్నారు. తాను చేపట్టిన పదవికి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఎన్నిక చేసిన మాజీ మంత్రి కుందూర జానారెడ్డి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, అభిషేక్ సైదయ్య బాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నేను చేపట్టిన పదవిని సక్రమంగా నిర్వహిస్తూ రాబోయే రోజుల్లో పార్టీ



బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహన్‌రావు జర్నలిస్టు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టం

నాగార్జునసాగర్, మార్చి 15,ప్రభాతవార్త:



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నాగార్జునసాగర్ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద నిఘా పటిష్టం చేసినట్లు నాగార్జునసాగర్ సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామని చెక్‌పోస్ట్ నుండి దాటి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని వారు తెలిపారు.

## చౌటుప్పల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, మార్చి 15 ప్రభాతవార్త

దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక 11,19వ వార్డుల్లో నూతనంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీలో నెలకొన్న ప్రధాన సమస్యలను వార్డుల వారిగా పరిష్కరించుకునేందుకు ముందుకు సాగడం జరగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పోలోసు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, నాయకులు సుర్వి నర్సింహా, గోశిక భిక్షపతి, గోశిక మురలి, భాస్కర్, బత్తుల బావనారుషి, ధనుంజయ్య, నరహరి తదితరులున్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : సీఐ జనార్ధన్‌గౌడ్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 15:



వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హాలియాలోని మిర్యాలగూడ రోడ్డులో అల్వినా పౌండేషన్ చైర్మన్ డాక్టర్ బహదూర్ షావలీ సహాయంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఐ జనార్ధన్‌గౌడ్ ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా ప్రజల అర్యో కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమి, ఇలాంటి సేవాకార్యక్రమాలను మునుముందు మరెన్నో నిర్వ హించాలన్నారు. అనంతరం పౌండేషన్‌నిర్వాహాకులు సీఐ జనార్ధన్‌గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, అలుగుల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల నరేష్, నాంపల్లి రవికుమార్, అజ్గర్, మజార్, లల్లు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారి శ్రీనవాస్‌శర్మకు ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయం కాగా ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సమకూర్చిన రూ.5 వేలు, మాజీ సర్పంచు బొర్ర సంతోష రమేష్ సమకూర్చిన రూ.5 వేలను ఆయనను పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాందాస్, కోట్ల పెంటేష్ తదితరులున్నారు.



## సీఏం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 15:



రాష్ట్ర ప్రభత్వుం మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మున్నూరు కాపు సంఘం హాలియా మున్సిపాలిటీ కమిటీ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానాకి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా మున్నూరు కాపులకు అర్థిక చేయూత లభిస్తుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అకుల శ్రీను, మున్సిపాలిటీ అధ్యక్షుడు గోపిశెట్టి నర్సింహా, ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేష్, కోశాధికారి సుగురు నారాయణ, బండి మోహన్, అన్నెబోయిన వెంకటయ్య, బండి సైదులు, లోకసాని శ్రీనివాస్, పాదం ధనుంజయ్, చాపల వెంకన్న, యాదయ్య, ఈశ్వరయ్య, పెద్దపండుగ అంజనేయులు, గోపిశెట్టి మధు, పల్లగుంట్ల శ్రీధర్, పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త



తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో శుక్రవారం నాలుగో రోజు సైతం కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగా శర్మ హాజరై గ్రామాల్లో ఓటర్ అవగాహణ సదస్సులను నిర్వహించారు. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రజల సహాకం, స్పందన బాగుందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛా గ్రామాలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాటంటీర్లు కో-ఆర్డినేటర్స్ ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. సేవా భావాన్ని పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ బృందం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ, ప్రొగ్రాం నిర్వాహఖులు డా॥విజయలక్ష్మీ, స్రవంతి, ప్రతిభ, సంతోష్‌లతో పాటు వాటంటీర్లు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త:



యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొసనం అశోక్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.

## పిచ్చి కుక్కల స్వైర్య విహారం

నాగార్జునసాగర్, మార్చి 15, ప్రభాతవార్త:

పైలాన్ కాలనీ ఆర్టిసి బస్టాండ్ పరిసరాలలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రోడ్లపై నడిచే పాదాచారులను కుక్కలు గాయపరిచాయి. స్థానికులైన గడ్డి ఆంజనేయులు అల్లుడు సాయి, పదం బహుదూర్, లాలులను కుక్క కాటుకు గురయ్యారు. మున్సిపల్ అధికారులు స్పందించి పైలాన్ ఆర్టిసి బస్టాండ్ పరిధిలో ఉన్న పిచ్చి కుక్కలను నిర్మూలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శివాజీ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

నాగార్జునసాగర్, మార్చి 15, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడవత్ శివాజీ నాయక్ మృతదేహాన్ని స్థానిక నాగార్జునసాగర్ తన నివాసానికి హైదరాబాద్ నుండి తీసుకొని వచ్చిన అనంతరం స్థానిక నియోజకవర్గం నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వీరిలో ట్రైకార్ మాజీ చైర్మన్ పెద్దనూర జెడ్పిటిసి అభ్యర్థి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి, గుంటక వెంకట్‌రెడ్డి, పెద్దవూర మండల అధ్యక్షులు రవి నాయక్, గజ్జ లింగారెడ్డి, మునిరెడ్డి, బిక్షనాయక్ టిఆర్ఎస్ నాయకులు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం వేడుకలు

**బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త;** పోషణ పక్షం వారోత్సవాల్లో భాగంగా కొండ మడుగు గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం-1లో ఈసిసిఈ కార్య క్రమంలో భాగంగా స్వదేశీ బొమ్మల గురించి వివరించారు. కేంద్రానికి అన్ని



రకాల ప్రీ స్కూల్ మెటీరియల్స్‌ను ఎల్‌కెజి నుంచి యుకెజి పుస్తకాలను, సెలబస్‌ని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ఎ.శోభారాణి, ఆయా ఎ.పద్మ, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుద్ధం

కోదాడ రూరల్, ప్రభాతవార్త :




ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుద్ధమని కోదాడ ఆర్డీవో సీ.హెచ్.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించి మాట్లాడారు. 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు నమోదుపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. విద్యావంతులు ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ ఫలాలను తెలుసుకోవాలన్నారు. కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.నీలా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీం, షరీఫ్, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, రమేష్, ప్రిన్సిపల్ గాంధీ, డిప్యూటీ తహసిల్దార్ అనిల్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పోతుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12లక్షలతో ఉడాయించిన పెట్రోల్‌బంక్ మేనేజర్

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** పట్టణంలోని పోలీసు స్టేషన్‌కు పక్కన పోలీసు పెట్రోల్‌బంక్‌లోపనిచేస్తున్న మేనేజర్ హనుమారెడ్డి రూ.12లక్షలతో చెప్పా పెట్టకుండా ఉడాయించాడు. గత మూడు రోజులుగా బంక్‌కు రాకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసులు విచారణ చేపట్టగా బంకులో పెట్రోల్ అమ్మిన రూ.12లక్షలతో ఉడాయించినట్లు తెలుసుకున్నారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా హనుమారెడ్డి అనంతగిరి మండలం ఒక దినపత్రిక విలేఖరిగా కూడా పనిచేస్తుండడం గమనార్హం.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రభాతవార్త:** కమ్మ సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ గురువారం జీవో విడుదల చేసిన సందర్భంగా మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమాకారులు, కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వేమూరి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ఏర్పాటు ప్రక్రియకు కృషి చేసిన రాష్ట్ర కమ్మ సంఘం నాయకులకు, కమ్మ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## కోదాడ




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, జామెట్రీ బాక్స్‌లు పంపిణీ

నడిగూడెం, మార్చి15, ప్రభాతవార్త :



స్థానిక కొల్లు పాపాయ్యచౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత ముందుకు వచ్చి శుక్రవారం ప్యాడ్‌లు, జామెట్రీ బాక్స్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. బృందావన గ్రామానికి చెందిన కంభంపాటి గోవిందరావు ప్యాడ్‌లు, జామెట్రీ బాక్స్‌లు, పెన్నులను విరాళంగా ప్రకటించగా .. ఎస్సై అజయ్‌కుమార్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. ప్యాడ్లను ఉపయోగించుకోవాలన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నాగేశ్వర రావు, నాగరాజు, సుధీర్, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, ఉపేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మిరాజ్‌ఉద్దీన్, సుబ్రహ్మణ్యం, మౌలానా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అహల్యాదేవి, శంకుతల, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం పుణ్యకార్యం

కోదాడ రూరల్, ప్రభాతవార్త :



వేసవిల ఓప్రజల దాహార్తి తీర్చడం పుణ్యకార్యం అని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. శుక్రవారం పట్టణంలోని రంగా థియేటర్ ముందు నాగు బండి రామ్మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు నాలుబండి రంగా, స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం వేలాదిమంది ప్రజలు వస్తుంటారని మండు వేసవిలో వారి దప్పిక తీర్చడానికి చల్లటి మంచినీరు ఏర్పాటు చేయాలనే ఆలోచన వారికి రావడం అభినందనీయమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, వైస్ ప్రెసిడెంట్ వోరుగంటి కిట్టు, జాయింట్ సెక్రటరి యాద సుధాకర్, సాంబ శివరావు, రాయపూడి వెంకటనారాయణ, సాయి, పైడిమర్రి రామారావు, పందిరి, సత్యనారాయణ, వెంపటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మునగాల ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముకుంద పురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టడంతో ద్విచక్రంపై వెళ్తున్న దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి(55) సంవత్సరలు తీవ్ర గాయలై మృతి చెందారు. మృతుని చిలుకూరు మండలం బేతవోలు చెందిన వారిని పోలీసులు తెలిపారు. మృతుని భార్య పిల్లలు ఉన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలో రెండవ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు పంది జానీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులు రూ.3లక్షలతో పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి.రషీద్, మాజీ సర్పంచ్ భీమపంగు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదరావ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

నడిగూడెం, మార్చి15, ప్రభాతవార్త :

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జనపనేని రామారావు మాట్లాడుతూ .. విద్యార్థులు 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. 10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్.సైదులు ముందుకు వచ్చి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, చంద్రకళ, ఖాసీం, రామాంజలిదేవి, ఉమా మహేశ్వరరావు, వెంకటరమణ, నాగేశ్వరరావు, రామారావు, రజియాబేగం, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ పట్ల హర్షం

కోదాడ రూరల్, ప్రభాతవార్త :



మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల పలువురు మున్నూరు కాపు కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణంలో కోదాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, డీసీసీ ఉపాధ్యక్షుడు పారా సీతయ్య, చింతలపాటి శ్రీనివాస్, కోదాడ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సన్నీరుమురళి, యలగందుల నరసయ్య, చింతలపాటి శేఖర్, వెంకట్రావు, కంబాల ప్రసాద్, పొనుగోటి సైదులు, భీమిశెట్టి వెంకన్న, వేనేపల్లి వీరబాబు, కందికొండ వీరబాబు, కాసర్ల శ్రీను, చౌడం హనుమంతరావు, నామా నరసింహారావు, కోటేశ్వరరావు, బుచ్చిబాబు, నవీన్, కొండల్, ఆవుల గోపి, ఆవుల శ్రీను, నరేష్, పవన్, శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో కేంద్ర బలగాల కవాతు

కోదాడ రూరల్, ప్రభాతవార్త :



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో కేంద్ర పోలీసు బలగాల ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దింపింది. శుక్రవారం పట్టణ పోలీసు స్టేషన్‌నుంచి రంగా థియేటర్, సూర్యాపేట రోడ్డు వరకు కవాతు నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కవాతు నిర్వహించినట్లు పట్టణ ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నడిగూడెం, మార్చి15, ప్రభాతవార్త :



మండలంలోని బృందావనపురం, వల్లాపురం, తెల్లబెల్లి గ్రామాల్లో శుక్రవారం పశువైద్యశిభిరాలను నిర్వహించారు. 210 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు అఖిల, రవికుమార్ తెలిపారు. రైతులు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు, మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నేషనల్ లోక్ అదాలత్ : జిల్లా జడ్జి నాగరాజు

నల్లగొండ అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:- జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన నేషనల్ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఎం. నాగరాజు తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి లోక్ అదాలత్ అని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో 14 లోక్ అదాలత్ బెంచీలను కక్షిదారులు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో కక్షిదారులు సివిల్ తగాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూవివాదాలు, కుటుంబ కలహాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పెట్టి కేసులు, ఇతర సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్, ఎలక్ట్రిసిటీ కేసులు, బ్యాంకు కేసులు, బిఎస్ఎన్ఎల్ కేసులు, కన్స్యూమర్ ఫోరం కేసులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. మొత్తం 13,497 కేసులు పరిష్కరించుకునే వీలుందని అందులో 3,330 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఇంకా 10,165 కేసులు ఉన్నాయన్నారు.




లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులకు అప్పీలు ఉండదని పేర్కొన్నారు. కోర్టు ఫీజు కూడా వాపస్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కక్షిదారులందరూ వినియోగించుకొని సమన్యాయం సత్వర న్యాయం పొంది తమ సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి బి దీప్తి తదితరులు పాల్గొన్నారు.




## డౌన్ డౌన్ అని నినాదాలు చేసిన ఏఐఎంఐఎం సభ్యులు

నల్లగొండ అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:-



నల్లగొండ పట్టణం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏఐఎంఐఎం జిల్లా నాయకులు మొహమ్మద్ రజియొద్దీన్ అడ్వకేట్ గారి ఆధ్వర్యంలో సిఏఏ చట్టం మీద మెమోరాడం ఇవ్వడానికి కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చారు. అదేవిధంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఎంఐఎం వారిని చూసి నేను మీతో మాట్లాడను మీరు బిజెపి పార్టీకి బి టీమ్ అని జిల్లా నాయకులు రజియొద్దీన్ పై ఫైర్ అయ్యారు. అక్కడ పెద్ద ఎత్తున పాల్గొన్న మైనారిటీలు మినిస్టర్ బిహేవియర్‌ను చూసి వెంటనే కోమటిరెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న జిల్లా పోలీసు వారు ఏఐఎంఐఎం జిల్లా అధ్యక్షులును అదుపులో తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం నల్లగొండ జిల్లాలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హాజీ, గౌస్ మహమ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

నల్లగొండ అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఈడీ సోదాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ కావొచ్చునని అనుమానం వ్యక్తం చేసిన మంత్రి, కవిత అరెస్టుతో లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు సాధించేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి ఢిల్లీ ఉప ముఖ్య మంత్రిగా ఉన్న మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసినప్పుడే కవితను కూడా అరెస్ట్ చేయాల్సిందని వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడు కవిత అరెస్టుతో రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు సాధించేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నట్లుగా కనిపిస్తోందన్నారు. అంతకుముందు బీజేపీ నేతలు కిషన్ రెడ్డి,



బండి సంజయ్ పలుమార్లు కవిత అరెస్ట్ గురించి మాట్లాడారని గుర్తు చేశారు. రేపే అరెస్ట్ అంటూ తెలంగాణ బీజేపీ నేతలు మాట్లాడారని కానీ అప్పుడు అరెస్ట్ జరగలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గల్లీలో కొట్లాడుకుంటూ ఢిల్లీలో మాత్రం దోస్తులుగా ఉన్నారని విమర్శించారు. ఎన్నికల నోటిఫికేషన్ వేల సోదాలు ఎవరి కోసమని ప్రశ్నించారు. ఇది ఇరుపార్టీలా ఒప్పందంలో భాగంగానే ఇప్పుడు సోదాలు చేస్తున్నాయని విమర్శించారు.

## అర్చక సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తా

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:-**నల్లగొండ పట్టణంలో అర్చక సంఘ భవన నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రాక్ హిల్స్ కాలనీలో శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ వితరణ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, తిప్పర్తి జడ్పీటీసీ పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి




రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమట్ రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం హైదరాబాదులోని తన నివాసంలో శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు.

## పాల్వాయి గ్రామం చుట్టూ నవ ధాన్యాలతో పొత్తి పోయడం జరిగింది

గుర్రంపోడ్, మార్చి 15, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శుక్రవారం నాభి శీల (బొడ్రాయి) కార్యక్రమంలోని భాగంగా గ్రామ ప్రజలు తమ తమ ఇండ్ల నుంచి తీసుకొచ్చిన నవధాన్యాలను అన్ని కళ్ళంలో పోసి ధాన్యాల బస్తాల ద్వారా ట్రాక్టర్ ద్వారా గురువుగురు శ్రీ రామాంజనేయ స్వామి గుర్రం మీద నుండి గ్రామం చుట్టూ పొత్తి పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో యువత మరియు పెద్దలు అందరూ



కలిసికట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలి. ఈ కార్యక్రమంలోని భాగంగా పొత్తిపోసే సమయంలో ఎటువంటి వాహనాలు ఊర్లోకి రాకుండా ఊరు పొలిమెర భాగాన పొత్తి అయిపోయే దాకా పోలీసు వారి సహాయం చేత ఆపడం జరిగింది

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

తిరుమలగిరి, మార్చి 15 ప్రభాతవార్త:-



తిరుమలగిరి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సాంబశివుడు రాములు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సాంబశివుడు రాములు జ్ఞాపకార్థం నారి పరమేష్ పెన్నులు ప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశానికి పౌరుడని పదవ తరగతి విద్యార్థులు హైస్కూల్లో చదివిన వారందరూ 10/10 మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు చిరబోయిన హనుమంతు, మహాత్మ జ్యోతిరావు పూలే అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య ఎమ్మార్పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తన్నీరు రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు

తిరుమలగిరి, మార్చి 15, ప్రభాతవార్త:-

తిరుమలగిరి మండల వ్యాప్తంగా శుక్రవారం నుండి ఏప్రిల్ 14 తారీకు వరకు పశువులకు ఉచితంగా గాలికుంట టీకాలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వెటర్నరీ డాక్టర్ రజిత సూచించారు. ఈ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం మండలంలో నెలరోజులపాటు జరుగుతుందని ఆమె తెలిపారు. నేటి నుండి మండలంలో రెండు టీములుగా ఏర్పడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.




## గుర్రంపోడ్ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**గుర్రంపోడ్, మార్చి 15, ప్రభాతవార్త:** నేడు ఉదయం 10 గంటలకు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గుర్రంపోడ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి వస్తున్న సందర్భంగా వారికి స్వాగతం మరియు మాజీ సిఎల్‌పి నాయకులు మాజీ మంత్రి వర్యులు కుందూరు జైవీర్‌రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొనెదరు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయగలరని మనవి.

## బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక

**బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త:** బీబీనగర్ మండల బిజెపి శాఖ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్



మండల స్థాయి కమిటీని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా ముస్కే సుధాకర్‌రెడ్డి, కడెం పాండురంగం, ఉపాధ్యక్షులుగా యర్కల యాదగిరిగౌడ్, పాదం గణేష్‌రావు, బండారి శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా బర్ల ఐలయ్య, సారాజి పాండు యాదవ్‌లను నియమించారు. అదే విధంగా బిజెపి వివిధ మోర్చాల కమిటీలను నియమించారు. బిజెవైఎం అధ్యక్షునిగా కసగోని వంశీగౌడ్, ఓబిసి మోర్చా అధ్యక్షునిగా నీలం లక్ష్మయ్య, గిరిజన మోర్చా అధ్యక్షునిగా బానోతు రాజు నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బుషపాక మల్లేశంలను నియమితులయ్యారు.

# వరి పంటలో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు

....రైతులకు పలు సలహాలు,సూచనలు

...ఎప్టీసి ఏడిఏ వీరప్ప

**చింతపల్లి,15మార్చి,(ప్రభాతవార్త):**



వానాకాలం సీజన్ పంటల నూర్పిడి పూర్తికావడంతో అన్నదాతలు యాసంగి సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.ముందస్తుగా వరి నార్లు పోసకున్న రైతులు నాట్లు వేయడానికి సన్నద్ధులవుతున్నారు.కాగా నాట్లు వేసేటప్పుడు తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే సిరుల పంట పండించవచ్చని లేదంటే దిగుబడులపై ప్రభావం పడే అవకాశముంటుందని వ్యవసాయ నిపుణులు ఎప్టీసి ఏడిఏ వీరప్ప తెలిపారు.ఈ క్రమంలో నాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల కేంద్రంలోని రైతు వేదికలో చింతపల్లి క్లస్టర్ పరిధిలోని రైతులకు పలు సూచనలు,సలహాలు శిక్షణ కార్యక్రమం శుక్రవారం చింతపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు శిక్షణ కేంద్రం ఎప్టీసి ఏడిఏ వీరప్ప హాజరై మాట్లాడుతూ వరిలో అధిక దిగుబడులు సాధించడంలో పాటించాల్సిన మెలకువల గురించి రైతులకు శిక్షణ,సలహాలు,సూచనలు అందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు గురుకుల పుల్లయ్య,భీమనబోయిన అబ్బయ్య,నల్ల వెంకటయ్య,కంచుకట్ల వెంకటయ్య,ఎండి ఉస్మాన్,గువ్వల జంగారెడ్డి,గునుకుల యాదగిరి, చక్కని యాదయ్య,నల్లవెల్లి వెంకటయ్య,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

...ఎస్ఐ లచ్చిరెడ్డి

**నాంపల్లి,15మార్చి,(ప్రభాతవార్త):**



నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పదవత తరగతి విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని,గొప్ప లక్ష్యాలను ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. సమాజంలో గొప్ప స్థాయిలో ఉన్నప్పుడే పదిమందికి సాయం చేసే పరిస్థితిలో ఉంటామని,ఆదిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు పరీక్ష సెంటర్‌లో మాస్ కాపియింగ్‌కు పాల్పడితే కేసుకులు నమోదు చేస్తామని,విద్యార్థులు నిజాయితీగా పరీక్షలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ,మండల నాయకులు సందీప్, ఉపాధ్యాయులు దామోదర్‌చారి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల్ల హనుమాన్ గుట్టపై గుప్త నిధులకోసం తవ్వకాలు

..గుప్త నిధుల తవ్వకాలు చేపడితే చట్టపరమైన చర్యలు

...ఎస్ఐ సతీష్


**చందంపేట,15మార్చి,(ప్రభాతవార్త):**



చందంపేట మండలంలోని నల్లమల్ల అడవి ప్రాంతంలో గుప్త నిధుల తవ్వకాలు నిర్వహిస్తున్న సంఘటనలు జరిగాయి.ఈ విషయంపై నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ,శుక్రవారం సంఘటన స్థలానికి చేరకుని విచారణ చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. వివరాల ప్రకారం నల్లమల్ల అటవీ ప్రాంతం హనుమాన్ గుట్టలో గుప్తనిధుల తవ్వకం కొన్ని రోజులుగా సాగుతుందని,విశ్వసనీయ సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని తవ్విన గుంతలను పరిశీలించినట్లు ఎస్ఐ తెలిపారు.అక్రమంగా గుప్త నిధులకోసం తవ్వకాలు చేపట్టిన వ్యక్తులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. గుప్తనిధులకోసం ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రాంతంలో ఆంజనేయ స్వామి విగ్రహం వందల సంవత్సరాలుగా ఉన్నట్లు ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. రాజుల కాలం నుండి ఈ విగ్రహం ఉన్నట్లు ,ఈ ప్రాంతం హనుమాన్ గుట్టగా పేరు ఉందని ఈ ప్రాంత ప్రజలు తెలిపినట్లు ఎస్ఐ అన్నారు. గుప్త నిధులకోసం పాల్పడిన వ్యక్తుల నుండి అవసరమైన పనిముట్లు, పల్సర్ వెహికిల్, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన మండలాధ్యక్షునిగా కత్తి రవీందర్‌రెడ్డి

**నాంపల్లి,15మార్చి,(ప్రభాతవార్త):**



కాంగ్రెస్‌పార్టీ నూతన మండలాధ్యక్షునిగా నాంపల్లి మండలం ఒంటెద్దు గ్రామానికి చెందిన కత్తి రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బిజ్వాల జగన్నాథం గార్డెన్స్ మాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం రవీందర్‌రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో మండలాధ్యక్షునిగా నియమించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికోసం కృషి చేస్తానన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా పోషణ్ పక్వాడ

**చింతపల్లి,15మార్చి,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండలం పోలెపల్లి రామ్ నగర్ ,బోటిమీది తండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లలో సూపర్వైజర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.సిరి ధాన్యాల ప్రాధాన్యత,ఆకు కూరలు,కూరగాయలు,పండ్లు,తృణ ధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రేవతమ్మ, అంగన్వాడీ టీచర్‌లు పద్మ, వసంత,బుజ్జి ఆయా చాంది, పార్వతమ్మ,ఆశ వర్కర్ లలిత, జ్యోతి,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## నరసింహకు ఘన సన్మానం

**చండూరు,15మార్చి,(ప్రభాతవార్త):**



మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవస్థానం తుమ్మలపల్లి కమిటీ నెంబర్‌గా ఎన్నికైన పడమటితాళ్ల గ్రామానికి చెందిన జిల్లా నరసింహను శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోటయ్యగూడెం మాజి సర్పంచ్ మేకల వెంకన్న,ఉడతలపల్లి ఉప సర్పంచ్ గంట తులసయ్య, బుషిపాక శంకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా శ్రీను, సోము,మల్లేష్,గుండగోని మల్లయ్య,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలగల ఆహారం తీసుకోవాలి

...ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత

**చండూరు రూరల్,15మార్చి,(ప్రభాతవార్త):**



గర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత అన్నారు.శుక్రవారం చండూరు మండలం శిర్దేపలిలన అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో చిరుధాన్యాలు,అదనపు పోషకాహారం,తల్లిపాల ప్రాధాన్యత,పరిశుభ్రతలపై మహిళలకు అవగాహన కల్పించారు.చిరుధాన్యాలలో పోషకాలు,విటమిన్లు ఉంటాయని గర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలు చిరుధాన్యాలతో చేసి వంటకాలను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి,ఆశా కార్యకర్త పి.జ్యోతి, అంగన్వాడీ పిల్లల తల్లులు,గర్భిణీలు,చిన్నారులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర దేవాలయంలో బహిరంగ వేలం

**చండూరు రూరల్,15మార్చి,(ప్రభాతవార్త):**

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో బహిరంగ వేలం శుక్రవారం రోజు జరిగింది.బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుండి 30వ తారీఖు వరకు జరుగనున్నాయి.ఈ సందర్భంగా బహిరంగ వేలంలో కొబ్బరికాయలకు 3లక్షల రూపాయలు,లడ్డూ,పులిహోర 2లక్షల రూపాయలకు కట్టంగూరు వాస్తవ్యులు శ్రీరామ్ ఈశ్వర్ దక్కించుకున్నారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఈవో జల్లెపల్లి జయరామయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేలం కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, ఎంపిటిసి పల్లె వెంకన్న, మాజి సర్పంచ్ కురుపాటి రాములమ్మ సైదులు, మాజి ఉప సర్పంచ్ బోయపల్లి రాజు, మాజి చైర్మన్ బోయపల్లి సురేందర్, మాజి వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



మండలం లోని ధర్మారం గ్రామం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపట్టారు. శుక్రవారం ఈ పనులకు ఎమ్మెల్యే మందుల సమేలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**కేతేపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని కేతేపల్లి మండల విధ్యాధికారి యం. నాగయ్య అన్నారు. కేతేపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పి.లీల కొత్తపేట జెడ్పిహెచ్ఎస్‌లో పని చేస్తున్న జాల శంకర్‌రెడ్డిల పదవీ విరమణ సందర్భంగా ముందస్తు సన్మాన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. వక్తలు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసి విద్యార్థులను ఉత్తమ శిఖరాలు చేరుకునేలా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. కేతేపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా కేతేపల్లి హెచ్ఎం నర్సిరెడ్డి వ్యవహరించగా ముఖ్య అతిధులుగా యంఈవో యం.నాగయ్య, కొత్తపేట హెచ్ వొలేటి రాధకృష్ణలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని



బుచ్చిరెడ్డి న్విహించగా మండల హైస్కూల్ హెచ్ఎంలు, సోషల్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, కాంప్లెక్స్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం

**చిట్యా రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయం కర్త, విపంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అనుముల శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం లభించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతియేటా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న పలువురికి కీర్తి పురస్కారాలు అందజేస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అంతే కాకుండా వీరి స్ఫూర్తితో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని కడప, చిత్తూరు, సూర్యాపేట, నల్లగొండ, కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో గ్రంథాలయాలను నెలకొల్పారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయాల స్థాపనే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన దాతల ద్వారా వేలాది పుస్తకాలను సేకరించి వాటిని పలు గ్రంథాలయాలకు బహుకరిస్తూ యువతను ప్రోత్సహిస్తు నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు విశేష సేవలు అందిస్తున్నారు. గతరెండు దశాబ్దాలుగా గ్రంథాలయకర్తగా శ్రీనివాస్ చేస్తున్న సేవలకు గాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు ఈనెల 21న విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారకరామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో కీర్తి పురస్కారంతో పాటు రూ. 5,116లు నగదును అందజేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయకర్తగా తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ పురస్కారం పొందడం పట్ల గ్రామస్తులతో పాటు పలువురు వాట్సప్ వేదికగా అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాతి యాదయ్యకు సిపిఎం నాయకుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుల నాతి యాదయ్య అలియాస్ భూస్వామి యాదయ్య ద్వితీయ వర్ధంతిని ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యాదయ్య స్మారక స్థూపం వద్ద ఆ పార్టీ జిల్లా నాయకుడు మల్లం మహేష్ పూలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. యాదయ్య పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ప్రజా కళాకారుడిగా, పాటలు పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తుండేవారని, నాటికలలో భూస్వామి పాత్ర పోషించడంతో ఆయన పేరే భూస్వామిగా మారిందన్నారు. అలాంటి కళాకారుడు మన మధ్య లేకపోవడం తన కుటుంబానికి పార్టీకి తీరని లోటు అన్నారు. ప్రజా సమస్యలపై పని చేస్తూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాతి నర్సమ్మ, సుందరయ్య సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు నెల్లికంటి నర్సింహ్మా, సుర్కంటి రాంరెడ్డి, అరూరి శంభయ్య, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, కందాటి యాదిరెడ్డి, అరూరి దుర్గయ్య, అరూరి నర్సింహ్మా, గడ్డం నర్సిరెడ్డి, మంకాల ముత్యాలు, గోలి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త:**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీకి ఓటువేసి గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ పిలుపు నిచ్చారు. దేశానికి కొండంత అండా ప్రధాని మోదీ అని, ప్రజలకు కరోనా కష్టకాలంలో ఉన్నప్పుడు ఉచిత బియ్యం, రేషన్‌కార్డు ఉన్న పేదలకు బ్యాంకు ఖాతాలో డబ్బులు వేసి ఆదుకున్న ప్రధాని మోదీకి అందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి బిజెపి ఎంపి అభ్యర్థి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను ప్రజలు మళ్ళీ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గతంలో ఎంపిగా ఉన్నప్పుడు ఎయిమ్స్ అసుపత్రి, కేంద్రీయ విద్యాలయాలు, పాస్‌పోర్ట్ కేంద్రాలు మౌలిక సదుపాయాల కల్పనకు ఎనలేని కృషి చేశారని అన్నారు.

# శ్రీ సాయికృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికలకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కేతేపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామములోని కస్తూరిబా బాలికల పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు శ్రీ సాయి కృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, ఇతర స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో మధుసూదన్‌రెడ్డి, యండివో బి. శ్రీనివాస్‌రావు, ఎంఈవో యం. నాగయ్య, ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, పిఏసిఎస్ చైర్మన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, బొస్క ప్రసాద్, సర్పంచ్ చెర్కుపల్లి, సాయికృష్ణ, సొసైటీ ఫౌండర్ శివ, మండల నాయకులు కంపెసటి శ్రీనివాస్, జాన్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# అన్ని రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి - అలువాల రవి

## మహిళల రక్షణకోసమే సఖి సెంటర్లు -సుమలత

**నార్కట్‌పల్లి, మార్చి 15 ప్రభాతవార్త**

తరతరాలుగా మహిళలు సామాజిక కట్టుబాట్లకు హింసకు దోపిడీకి బలవుతూ క్రమంగా అభివృద్ధి పథంలో సాగుతున్నప్పటికీ మరింత ఫలవంతమైన అభివృద్ధి మార్పు జరగాలంటే అన్ని రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు. శుక్రవారం యునివర్సిటీ ఇంటర్నల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడులకు ఆయన ఓఎస్‌డిటు వీసి కొప్పుల అంజిరెడ్డి, గ్రామ్య రిసోర్స్ సెంటర్ డెరెక్టర్ సుమలతలతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక మార్పులో మహిళా విద్య కీలకమని, గత కొంతకాలంగా సమానతలను తగ్గిస్తూ తీసుకున్న చర్యలు ఫలవంతం అవుతున్నా అవి మరింత పెరగాల్సిన అవసరం ఉందని సూచికలు గుర్తు చేస్తున్నట్లు కొప్పుల అంజిరెడ్డి వ్యాఖ్యానించారు. మహిళల రాజకీయ భాగస్వామ్యం క్రియాశలమైన పాత్ర అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. దేశంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్ష , హింస, దోపిడీని అరికట్టేందుకు అవగాహన మరియు రక్షణ కోసమే



సఖి సెంటర్లను ఉద్భవించినట్లు గ్రామ్య రిసోర్స్ సెంటర్ సంచాలకులు సుమలత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సెంటర్ల ద్వారా అందుతున్న ససేవలను మహిళల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి, వారి పట్ల జరుగుతున్న మోసాల పట్ల తమ స్పందన తోపాటు పైర సమాజం మరీ ముఖ్యంగా విద్యార్థుల యొక్క క్రీయాశీలక పాత్రను ఆమె వివరించారు. బాధిత మహిళలు తమ సమస్యల పరిష్కారానికి 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సరిత, సునీత, దివ్య, నాగమణి, కళ్యాణి, వై.ప్రశాంతి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు

# పదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

**నల్లగొండ రూరల్, మార్చి 15 ప్రభాతవార్త**



సోమవారం నుండి జరుగనున్న పదవ తరగతి పరక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు విద్యార్థులు మంచి పేరు తేవడంతో పాటు మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పానగల్ ప్రభుత్వ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ కుమారి, మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి పలు సూచనలను అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విషంలోకూడా పాటించాల్సిన సూచనలను అందిస్తూ మంచి మార్కులు సాధించడానికి వారికి సలహాలను ఆయా విషయ అధ్యాపకులు కూలంకశంగా వివరించారు. అనంతరం దాతల సహకారంలో అందించిన పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్ళు అందించారు. కార్యక్రమంలో దాతలు శ్రీకాంత, ఇంతియాజ్, జానయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిష్యరత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**నార్కట్‌పల్లి, మార్చి 15 ప్రభాతవార్త** ;ఇటీవలి జ్యోతిష్యరత్న, ఆధ్యాత్మిక వైదిక శిరోమణి రత్న అవార్డులను అందుకున్న పురోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యులను జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పురం సంతోష్ శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాధారపు శంకర్, గుండు రమేశ్, ముమ్మడి బ్రహ్మాచారి, కుమ్మరికుంట్ల శంకరయ్య, ప్రజ్ఞాపురం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆకు కూరలే ఆలంబన



ఆకు కూరల తోటలు..

**ప్రభాతవార్త – చౌటుప్పల్ :** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 40 ఏళ్లుగా ఆ కుటుంబాలు ఆకు కూరల సాగుతో ఉపాది పొందుతున్నాయి. ఆకు కూరల ప్రాదాన్యం తెలిసి లాభమైనా.. నష్టమైనా వాటి సాగును మాత్రం వీడటం లేదు. చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెంకు చెందిన సామిడి పెద్ద బుచ్చిరెడ్డి. మొదటగా బుచ్చిరెడ్డి ఆకు కూరల సాగు చేయడం మొదలు పెట్టగా, ఆయన సాగును చూసి ప్రస్తుతం గ్రామానికి చెందిన పలువురు రైతులు సాగు చేస్తున్నారు. వారి తండ్రులు చేపట్టిన ఆకు కూరల సాగును నేడు వారి వారసులైన కుమారులు సైతం అదే ఆకు కూరల సాగును చేపడుతున్నారు. ప్రజలు సైతం ఆకు కూరలపై దృష్టి పెట్టడంతో వీరి వ్యాపారం మూడు పూలు.. ఆరు కాయలుగా కొనసాగుతుంది. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామం ఆకు కూరల సాగుకు పెట్టింది పేరు. ఆ ఊరికి చెందిన సామిడి పెద్ద బుచ్చిరెడ్డి గత 40 ఏళ్ల క్రితం సాగునీరు సమృద్ధిగా లేక వరి పంటలు సాగు చేయలేని స్థితిలో ఆరు తడి పంటల సాగు లాభదాయకమని పాలకూర, కోతిమీర, కొయ్యగూర, మెంతికూర, బచ్చలకూర, కలెగూర, పుంటికూర, పూదిన తదితర ఆకు కూరల సాగు వైపు మొగ్గు చూపాడు. నాటి నుంచి నేటి వరకు ఆకు కూరల సాగు చేపడుతున్నాడు. తండ్రి వృద్దాప్యంలోకి వచ్చిండని తన తండ్రికి తోడుగా కుమారుడైన సామిడి లింగారెడ్డి తన తండ్రి చేసిన ఆకు కూరల సాగును వారసత్వంగా స్వీకరించి ఆకు కూరల సాగును చేపట్టాడు. అదే గ్రామానికి చెందిన బత్తుల యాదమ్మ నర్సింహ అనే మహిళా రైతు పట్టణ కేంద్రంలో వ్యవసాయ పొలాన్ని కౌలుకు తీసుకుని మూడు ఎకరాల్లో పాలకూర, కోతిమీర, కొయ్యగూర, మెంతికూర, బచ్చలకూర, పుంటికూర, కలెగూరతో పాటు వంకాయ, చిక్కుడు, గోకర, టమాట, మిర్చి పంటల సాగు చేస్తూ స్వయం ఉపాధితో పాటు ఇతర కూలీలకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు. సాగు చేసిన ఆకు కూరలు కొంత మేరకు హోల్‌సేల్‌గా వ్యాపారులకు విక్రయించడంతో పాటు మిగతా కూరలను కోసుకుని పట్టణ కేంద్రంలోని ఆ కుటుంబాలను చూసి నేడు అదే గ్రామానికి చెందిన పైళ్ల సింహాల్‌రెడ్డి, కొంతం ప్రభాకర్‌రెడ్డి, కొంతం లింగారెడ్డి, సామిడి బుచ్చిరెడ్డి, పైళ్ల లింగారెడ్డి, ఏనుగు లింగారెడ్డి, గుణిగంటి రాజు, ఏనుగు ఇస్తారెడ్డి, మిదనమెట్ల యాదయ్య, నర్సింహ ఇలా పలు కుటుంబాలు గత 25 సం.రాలుగా వారికి ఉన్న వ్యవసాయ భూములను ఉపయోగించుకుంటూ ఆకు కూరల సాగు చేపడుతున్నారు.

### రాయతీ ఇవ్వాలి : మహిళా రైతు బత్తుల యాదమ్మ



తమ కుటుంబం గత పాతికేళ్ల నుంచి ఆకు కూరల సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం ఎలాంటి రాయితీ ఇవ్వడం లేదు. తాము వ్యవసాయ భూములను లీజుకు తీసుకుని ఆకు కూరలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. తమకు ప్రభుత్వం రాయితీపై విత్తనాలను అందిస్తే తమకు లాభసాటిగా ఉంటుంది.

### ప్రభుత్వ ప్రోత్సహించాలి : రైతు సామిడి పెద్ద బుచ్చిరెడి



గత 40 ఏళ్ల నుంచి తాము ఆకు కూరలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. వ్యవసాయానికి సరిపడ నీరు లభించకపోవడంతో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ ఆరుతడి పంటలైన ఆకు కూరలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. నా తర్వాత నా కుమారుడు సైతం ఆకు కూరల సాగు చేపడుతున్నాడు. ప్రభుత్వం ఆకు కూరల సాగు చేసే రైతులను ప్రోత్సహించాలి.

### ఆకు కూరలు ఆరోగ్యానికి మేలు : డా॥ వర్కాల పాండురంగం



ఆకు కూరలను తీసుకోవడం వల్ల ఐరన్, విటమిన్ -సితో పాటు హిమోగ్లోబిన్ సమృద్ధిగా లబిస్తుంది. ఎముకలు దృడంగా మారుతాయి. పచ్చటి ఆకు కూరలతో ఉబ్బసం, కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు మలబద్ధకం తగ్గుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు, గర్భణీల ఆరోగ్యంకు ఆకు కూరలు ఎంతగానో దోహదపడుతాయి. గ్రామీణ ప్రాంతాల్లో సైతం తాజా ఆకు కూరలు తకు ్కవ ధరలకే లభిస్తాయి.

## పోలీసు పహారాలో అక్రమంగా పెట్టిన గండ్లను పూడ్చివేయించిన ఇరిగేషన్ అధికారులు



**గుండాల, ప్రభాతవార్త :** నవాబుపేట రిజర్వాయర్‌లోకి సాగునీరు జలశయాలు రాకుండా అక్రమంగా పాలకుర్తి నియోజకవర్గంకు చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా పెట్టిన గండిని శుక్రవారం ఇరిగేషన్ అధికారులు పోలీసు పహారా నడుమ పూడ్చారు. గత 20 రోజులుగా సాగునీరు లేక నిలువునా పంట చేనులు ఎండిపోయి అన్నదాతలు బోరున విలపిస్తున్నా సాగునీరు లభించకపోవడంతో దక్కుతోచని సుడిగుండంలో వ్యవసాయం రైతాంగం కొట్టుమిట్టాడింది. నవాబుపేట రిజర్వాయర్‌లోకి సాగునీటి జలాలను పంపించి గుండాల, లింగాలఘనపురం, దేవరప్పుల మండలాలకు నీటిని విడుదల విడుదల చేయాలని సాక్ష్యాత్తు దేవాదుల ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ రమేష్ కింది స్థాయి అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కొంతమంది వ్యక్తులు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం బోయినగూడెం రెవెన్యూ శివారులో ఏర్పాటు చేసిన 4ఎల్ రెగ్యులేటర్ గేట్ల వద్ద పక్కా గేట్లు ఏర్పాటు చేయకపోవడంతో కొంతమంది దాన్ని ఆసరాగా చేసుకుని రిజర్వాయర్‌లోకి నీళ్ళు రాకుండా గండ్లు పెడుతుం డడంతో రిజర్వాయర్‌లోకి చుక్క నీరు రాకుండా పోతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా సాగునీటిని దారి మళ్ళీం చకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గుండాల మండల వ్యవసాయ రైతాంగం ఎదుర్కొం టున్న సాగునీరు కన్నీటి వెతలను ఏ మేరకు పరిష్కారం చూపుతారో వేచి చూడాల్సిందే.



## ఒంటిపూట.... కనిపెట్టు ఓ కంట




**చిట్యాల రూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** వేసవికాలం దృష్ట్యా పాఠశాలలకు ఒంటిపూట తరగతులు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం సెలవులు కావడంతో పిల్లలు ఆటలు ఆడుకునేందుకు బయటకు వెళుతుంటారు. ఒక్కోసారి ఆనందం వెంటే విషాదాలు కూడా పొంచి ఉన్నాయని తల్లిదండ్రులు గ్రహించాలి. ఒంటిపూట బడుల సమయంలో పాఠశాలలకు వెళ్ళే పిల్లలు అప్పుడప్పుడు సరదాలకు అలవాటు పడతారు. తల్లిదండ్రులు ఎంత వారించిన ఇంటిపట్ల ఉండేందకు ఇష్టపడరు. ఇంట్లో చెప్పకుండా సరదా కోసం వెళ్ళి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువ. మరోవైపు వేసవి కావడంతో ఎండలో తిరగడం వల్ల అనారోగ్యం బారినపడే ప్రమాదముంది. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఒంటిపూట బడులనేవి విద్యాశాఖ ఇచ్చిన వెసులుబాటని తల్లిదండ్రులు గ్రహించాలి.

**తల్లిదండ్రులు ఈ జాగ్రత్తలు తీసుకోండి....**

1. ఒంటిపూట బడి వదలగానే మధ్యాహ్నం వేళ పిల్లలు ఇంటికి రాగానే అవసరమైతే తప్ప బయటకు పంపొద్దు.
2. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ వీలును బట్టి పిల్లలతో గడిపేందుకు ఎక్కువ సమయం కేటాయించాలి.
3. ఇంటిపట్టున ఉండే పిల్లలకు వారి పాఠశాల హోంవర్క్‌లో సాయం చేయడం ద్వారా వారిని ప్రోత్సహించండి.

### పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

### ఉబ్బు నర్సింహ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వెలిమినేడు



వీటి జోలికి అసలు వెళ్ళనీయకండి..

1. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని చెరువులు, బావుల్లో పెద్దలు లేకుండా ఒంటరిగా ఈతకు వెళ్ళనీయవద్దు.
2. ద్విచక్ర వాహనాలు, సైకిళ్ళపై మోజుతో ఇంట్లో చెప్పకుండా రోడ్డెక్కితే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది.
3. బడి వదలగానే కొందరు పిల్లలు సమయం దొరికిందని ఎండలో ఆడుతారు. దీంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదముంది.

**పుస్తక పఠనం అలవాటు చేయాలి....**

పాఠశాల నుంచి మధ్యాహ్నం ఇంటికి వచ్చాక చిన్నారులకు పుస్తక పఠనం అలవాటు చేయాలి. నీతి కథలు, స్ఫూర్తిగాథలు చదివే విధంగా ప్రోత్సహించాలి. దీంతో చిన్నారులు ఇంటిపట్టున ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అవసరమైతే ఇంట్లో నీడ పట్టున ఆడుకునే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పాలి. చదరంగం, క్యారమ్స్ వంటి ఆటలను ఆడుకునే విధంగా ప్రోత్సహించాలి.

**నీరు ఎక్కువగా తీసుకోవాలి..**

ఉబ్బు నర్సింహ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వెలిమినేడు

వేసవికాలం దృష్ట్యా ప్రజలందరూ ఎక్కువ నీరు తాగాలి. పిల్లలు మధ్యాహ్నం పూట బయటకు వెళ్ళకుండా ఇళ్ళలోనే ఉండేటా చూసుకోవాలి. ఎండలు ఎక్కువయ్యే కొద్ది పిల్లలు ఆహారం తీసుకునేందుకు మారాం చేసే అవకాశం ఉంది. వారితో పళ్ళ రసాలు ఎక్కువగా తాగించాలి.

## అగ్ని ప్రమాదంలో బత్తాయి చెట్లు దగ్ధం

తిమ్మాపురం రోడ్డులో అగ్నిప్రమాదం దృశ్యం

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 15ః** అనుముల మండలంలోని తిమ్మాపురం రహదారిలో రోడ్డు వెంట నిప్పంటించడంతో కాలుకుంటూ వెళ్లి తిమ్మాపురంగ్రామానికి చెందిన గుర్రం ప్రభాకర్‌రెడ్డికి చెందిన తోటలో కొన్నిచెట్టు కాలిపోయిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు వెంట ఉన్న గడ్డికి నిప్పంటించడంతో కాలుకుంటూ వెళ్లి రోడ్డు వెంట ఉన్న తోటలో బత్తాయి చెట్లు, తోట ఎదురుగా ఉన్న మోటార్లు, కల్ప అగ్నికి అహుతయ్యాయి. సుమారు 50వేల నష్టం వాటిల్లినట్లు రైతు ప్రభాకర్‌రెడ్డి తమ అవేదన తెలిపారు. సకాలంలో ఫైరింజన్ రావడంతో మంటలను చల్లార్చగలిగారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా నర్సరీలో అవసరమైన మొక్కలను పెంచాలి

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పీ.బెన్‌షాలోమ్**




గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంత, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఉన్న నర్సరీలలో మొక్కలను పెంచాలని, వచ్చే మూడు సంవత్సరాల గాను హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పీ.బెన్‌షాలోమ్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వచ్చే 2024,2025,2026 మూడు సంవత్సరాలకు గాను హరితహారంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాబోయే జూన్, జూలై మాసంలో వర్షాకాలం అనుగుణంగా మొక్కలు నాటాలని, శాఖల వారీ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, చెరువు కట్టలు, రోడ్ల వెంట ప్రాంతంలో మొక్కలు నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి పద్మాజారాణి, జిల్లా

# భువనగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా నిర్మిస్తా

**ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**



**వలిగొండ, ప్రభాతవార్త :** భువనగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా శక్తి వంచన లేకుండా అభివృద్ధి పరుస్తానని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం, గోకారం, జాలుకాల్వ, నాగారం, వలిగొండ, పులిగిల్ల, మొగిలిపాక, వెల్వర్తి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వలిగొండ పట్టణంలో పాత్రికేయులతో మాట్లాడుతూ .. బున్యాదిగాని, ధర్మారెడ్డి కాల్వల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపడితే బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని విస్మరించి అభివృద్ధి చేయలేదని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఆ పనులను పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకొస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు పరిచామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను కలిపే అంతర్గత రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మిస్తానని అన్నారు. వలిగొండ మండలంలోని లింగరాజుపల్లి మీదుగా పొద్దుటూరు భువనగిరి రోడ్డు పర్మిషన్‌ను ఎంపీ ఎన్నికల అనంతరం చేపతానన్నారు. అదేవిధంగా పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు గతంలోనే తన సొంత నిధులతో పర్మిషన్ రోడ్లు నిర్మించానని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాం కాబట్టి పర్మిషన్ రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మట్టి రోడ్లు, ఓపెన్ డ్రైనేజీలు లేకుండా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తానని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఉన్న లింకు రోడ్లను బీటీ రోడ్లుగా నిర్మిస్తాన, మూసీ నదిపై ఉన్న బ్రిడ్జిలను పునఃనిర్మాణం చేపట్టి రవాణా సౌకర్యాలు సాగేటట్లు చేస్తానని, త్రాగునీరు సమస్య కోసం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి రూ.1.62లక్షల నిధులు మంజూరు చేయించానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర మంత్రుల సహాయ సహకారాలతో నా వంతుగా నియోజకవర్గంలో సాగు, త్రాగునీటి మౌళిక సవతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమా బాలనర్సింహా, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌ఏఈ సుగుణకర్‌రావు, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకకల కిష్టయ్య, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, బత్తిని లింగయ్య, సహదేవ్, సైదులు, గరిసె రవి, ఎమ్మె మల్లేశం, నవీన్, శేఖర్, గోగికార్, రాజు, పబ్బు సురేందర్, బొలుగుల నర్సింహా, ఎం.డీ.శర్ఫొదిన్, కాసుల వెంకన్న, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణం కొరకు స్థలం అప్పగింత



**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌లో కోర్టు భవన నిర్మాణం కోసం, న్యాయవాదుల గృహసముదాయం కోసం రామస్వామి గట్టువద్ద 2.35 కుంటల ఇండ్ల స్థలాన్ని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్‌కు న్యాయవాదుల సమక్షంలో రెవినూ ్య అధికారులు సర్వే చేసి స్వాధీనపరిచారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు కోర్టు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే కోర్టు భవన సముదాయం, న్యాయమూర్తులకు గృహ సముదాయం, నిర్మాణాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నట్లు తెలిపారు. శనివారం న్యాయవాదులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు పట్టణంలోని కోర్టు సముదాయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిసు ్తన్నట్లు బార్ అసోసియేషన్ అధ్య క్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, కాల్వ శ్రీనివాసరావులు కార్యక్రమంలో భాగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చల్లా కృష్ణయ్య, నాగేష్‌రాథోడ్, రామినేని వెంకటేష్, అడవిరాముడు, వెంకటేష్‌నాయక్, రామలక్ష్మారెడ్డి, మండల సర్వేయర్ రోజన్‌కుమార్, పలువురు జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయ, రెవినూ ్య, పోలీస్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల రాకెట్‌ను ఛేదించిన చౌటుప్పల్-మహేశ్వరం ఎస్ఓటి పోలీసుల బృందం

**చౌటుప్పల్, మార్చి 15 ప్రభాతవార్త :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్‌తో పాటు మహేశ్వరం సౌత్ జోన్ పోలీసుల బృందం అంతర్ రాష్ట్ర మాదక ద్రవ్యాల రాకెట్‌ను ఛేదించింది. నిషేధిత గంజా రవాణా చేస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 84 కిలోల గంజాయి, రూ.10220 నగదు, నాలుగు ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సిపి తరుణ్ జోషి శుక్రవారం తమ కార్యాలయంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని త్యాగి మార్కెట్‌కు చెందిన సాహిద్(ఎ-1), ఢిల్లీకి చెందిన ఇమ్రాన్(ఎ-2), ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఎండి.అస్లాం(ఎ-3), సచిన్ కుమార్(ఎ-4), ఎండి.జాహిద్(ఎ-5), రఘువీర్‌రాయ్ (ఎ-6), లు అరెస్టు కాగా, ముఖేష్(ఎ-7), అలియాస్ రషీద్(ఎ-8) లు పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన ఆరుగుడు యుపి, డిల్లీ, బీహార్ రాష్ట్రాలకు చెందిన వారు గంజాయి సరఫరా దారు రఘువీర్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన వాడు. ఇతను గంజాయి సరఫరా చేయడంలో పక్కా ప్రణాళికతో రవాణా చేస్తున్నాడు. న్యూ ఢిల్లీకి చెందిన మాదకద్రవ్యాల వ్యాపారితో గంజాయి సరఫరాదారులకు పరిచయం ఏర్పడింది. సరఫరాదారు ఐదో నిందితుడు ప్రేరేపించి ప్రలోభపెట్టి ఒకరికొక్కరికి పరిచయం చేసి రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు బస్సుల్లో గంజాయిని తరలిస్తే ఒక్కో సరుకుకు భారీగా డబ్బుల అందజేస్తామని హామీ ఇచ్చారు. రైలు ద్వారా ఇండోర్ మీదుగా న్యూఢిల్లీకి ఈ నెల 13న సాయంత్రం వేళలో అరెస్టు అయిన ఆరుగుడు వ్యక్తులు ఆరు బ్యాగుల్లో తీసుకున్నారు. ఒక్కో బ్యాగులో 7 ప్యాకెట్ల నిషేదిత పొడి గంజాయి మొత్తం 42 ప్యాకెట్లు సుమారు 84 కిలోలు రఘువీర్ రాయ్ గంజాయి నుంచి తీసుకున్నారు. రాజమండ్రిలో గంజా సరఫరా ముఖేష్ గంజాయి పెడ్లర్‌తో పాటు సాహిద్, ఇమ్రాన్‌లు రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు వెళ్లడానికి మహీ ట్రాన్స్ సొల్యూషన్స్‌లో ఆరుగురు వ్యక్తులు బస్సు టికెట్లు బుక్ చేశారు. దంతో డ్రగ్స్ వ్యాపారి ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. గంజాయి సరఫరాదారులు బస్సు ఎక్కారు. గురువారం తెల్లవారు జామున పక్కా సమాచారం మేరకు చౌటుప్పల్ పోలీసులతో పాటు మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు పంతంగి టోల్‌గేట్ వద్ద బస్సు నెం. ఎన్ఎల్.01బి.3112ని అడ్డగించి అనుమానిత ఆరుగురి వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నిషేదిత 84 కిలోల ఎండు గంజాను స్వాదీనం చేసుకున్నారు. కాగా శుక్రవారం పరారీలో ఉన్న రఘురవీర్ రాయ్‌ను పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి ఒక ఇన్నోవా, మొబైల్ ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. మూడు గంజాయి కేసుల్లో అతడు పరారీలో ఉన్నందున తదుపరి చర్యల నిమిత్తం బీబీనగర్ పోలీసులకు అప్పగించారు. సిపి తరుణ్ జోషి మార్గదర్శకత్వంలో మహేశ్వరం జోన్ డిసిపి ఎస్ఓటి-2 కె.మురళీధర్‌ల సూచనల మేరకు ఎస్.సైదాబాబు, చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ వి.అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది కేసును ఛేయదించగా, పోలీసు బృందాన్ని ఈ సందర్భంగా సిపి అభినందించారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3.82 కోట్లు పనులపై ప్రజా వేదిక

**నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలంలో 14.2.22 నుండి 31.3.23 ఆర్థిక సంవత్సరంలో 14వ విడత మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.3,82,24,418 కోట్లు పనులు చేపట్టినట్లు డిఆర్‌డివో అడిషనల్ పిడి బి.శిరీష వెల్లడించారు. శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహా త్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామపంచాయితీలలో గత ఆర్థిక సంవత్సరంలో 435 పనులు చేపట్టినట్లు వేతనాల రూపంలో రూ.3,15,53,053 కోట్లు వేతనాల రూపంలో చెల్లింపులు చేపట్టగా మెటీరియల్ నిమిత్తం రూ.66,71,365 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. మండలంలోని 17 గ్రామపంచాయితీలలో 11 మంది సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో చేపట్టిన పనులపై 3.1.2024నుండి 13.1.2024 వరకు తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించారని తెలిపారు. ఒక్కో గ్రామంవారీగా డిస్ట్రిక్ట్ రిసోర్ స్పర్సన్స్ సమర్పించిన నివేదికపై ఆయా గ్రామ కార్యదర్శులతో సమీక్షలు



నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఏపిఎం శేఖర్, ఎంపివో విజయకుమారి, ఎస్ఆర్‌పి కొండల్, సామాజిక తనిఖీ అధికారులు ఆషారాణి, లింగారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

## -జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*

వరి ధాన్యం విక్రయించే రైతులకు మిల్లర్లు మద్దతు ధరకు తగ్గకుండా ధరలు చెల్లించాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అదేశాల మేరకు శుక్రవారం మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్‌లో పౌరసరఫరాలశాఖ, ఎఫ్‌సిఐ అధికారులో కలిసి మిల్లర్ల సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రైస్‌మిల్లర్లు ప్రైవేట్‌గా కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించాలని, తూకంలో కటింగులు చేయకూడదన్నారు. అదే విధంగా ధాన్యం ఎగుమతి దిగుమతులతో పాటు నగదు చెల్లింపుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్పించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ శ్రావణ్, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, తహాశీల్దార్ హరిబాబు, డిటి షేక్ జావిద్,



అర్ఐ సురేందర్‌సింగ్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అర్డీఓగా శ్రీనివాస్‌రావు బాధ్యతలు

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ అర్డీఓగా గూడూరి శ్రీనివాస్‌రావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన అర్డీఓ చెన్నయ్య బదిలీపై జగిత్యాల వెళ్లారు. జగిత్యాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(రెవిన్యూల్యాండ్)గా పనిచేసిన శ్రీనివాస్‌రావు బదిలీపై అర్డీఓగా మిర్యాలగూడకు వచ్చారు. కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్‌రావు 2004లో గ్రూప్-2 పోటీ పరీక్ష ద్వారా డిప్యూటి తహాశీల్దార్‌గా ఎంపికయ్యారు. 2007లో పధోన్నతి పొంది తహాశీల్దార్‌గా 17ఏళ్లపాటు కరీంనగర్ జిల్లాలోనే పని చేశారు. 8 నెలల క్రితం పద ోన్నతి పొంది జగిత్యాల జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా (భూసేకరణ) పనిచేశారు. ప్రస్తుతం మిర్యాలగూడకు బది లీపై వచ్చి మొదటిసారిగా అర్డీఓగా బాధ్యతలు చేపట్టారు. అయనకు స్థానిక తహాశీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ తహ శీల్దార్ హాజీషరీఫ్, డిఎఓ రాజ ్యలక్ష్మి, అర్ఐ శ్యామ్, జెఎ జమాల్‌లు స్వాగతం పలికారు.



# వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద నిరంతరం పర్యవేక్షించాలి

## మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దుల వద్ద పకడ్బందీగా బందోబస్తు చేపట్టాలని మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు సిబ్బందిని అదేశించారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద ఉన్న రాష్ట్రసరిహద్దు చెక్‌పోస్ట్‌ను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇండో టిబెటిన్ బోర్డర్ సెక్యూరిటీఫోర్స్ సిబ్బందిని ఏర్పాటు చేసి తగు సూచనలిచ్చారు. వారిని సమన్వయం చేసుకుంటూ సరిహద్దు చెక్‌పోస్ట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ఎస్‌ఐ ఇరుగు రవికుమార్, మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబులను అదేశించారు.



# విద్యతో పాటు సామాజిక సేవలందించడం అభినందనీయం

## మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ

*మిర్యాలగూడ,మార్చి 15 ప్రభాతవార్త*

ఎన్‌ఎస్‌ఎస్ వాలంటర్లు విద్యతో పాటు సామాజిక సేవలందించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎంపిడిఓ మెళ్లచెరువు శేషగిరిశర్మ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో కెన్‌ఎంఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌యూనిట్-1 అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిభిరాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అర్థిక అసమానతలతో ఉన్న సామాన్య ప్రజలను, బడుగు బలహీనవర్గాలు, వికలాంగులను చైతన్యపరిచి ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో-అర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి మాట్లాడుతూ శ్రమదానం, అరోగ్యం, సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలు, డ్రగ్స్ వాడకం-అనర్థాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మొక్కను నాటి పిచ్చి మొక్కలను తొలగించి ప్రత్యేక శీతాకాల శిబిరాన్ని ప్రా రం భించారు. ఈ కాం ్యక్రమంలో ఎం పిటిసి వెంకట్మ, ప్ర ధానోపాధ్యాయులు బాలునాయక్, వెంక టే శ్వర్లు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అఫీసర్ నర్సి ంగ్ కోట య్య, ఐక్యూఎసి కో-అర్డినేటర్ రావి ్రెడ్డి, నరేష్, రేఖ, ఉప్పరీ వె ంకన్న, హాము, రమేష్, ప ంచాయతీకార్యదర్శి విజయ్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ వాల ంటీర్లు తదితరులు పాల ్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించాలి

## -పీసరి తిరుమలరెడ్డి

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ మండల కేంద్రానికి గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పీసరి తిరుమలరెడ్డి కోరారు. అనంతరం శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరాకి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీసరి తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు సంవత్స రాలుగా మోటకొండూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శి లేకపోవడం హేయమైన చర్య అని, ప్రభుత్వం ఇప్పటికైనా మండల కేంద్రానికి గ్రామపంచాయతీకి పూర్తి సమయ పంచాయితీ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చీర్ర రవీందర్, తండ కృష్ణ, ఆలేటి నాగరాజు, రేగు ఉపేందర్, గడ్డం రమేష్, భూమండ్ల మురళీ, భూమండ్ల సతీష్, శనిగారం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త



# ఎంసిపిఐ(యు) నల్లగొండ లోక్ సభ అభ్యర్థిగా మట్టయ్య

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*

నల్లగొండ లోక్‌సభ ఎంసిపిఐ(యు) అభ్యర్థిగా, బహుజన లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్‌ఎఫ్) బలపర్చిన అ పార్టీ కేంద్రకమిటి సభ్యులు వస్కుల మట్టయ్యను అ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం మట్టయ్య ఒక ప్రకటన విడుదల చేస్తూ శుక్రవారం హైద్రాబాద్‌లోని ఓంకార్‌భవన్ బిఎ స్‌హాల్లో నిర్వహించిన బిఎల్‌ఎఫ్ రాష్ట్ర కమిటి సమావేశంలో రాష్ట్ర కమిటి చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, ఎంసి పిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవిల అధ్వర్యంలో సమావేశమైన కమిటి ఈ మేరకు ప్రకటన జారీ చేసిందన్నారు. పార్టీ ఎంపి అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు గాను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, ఎస్‌కె నజీర్, రాష్ట్ర కమిటి సభ్యులు సైదమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్‌రెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*



ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా వ్యవహరించి ముందుస్తు టీకాలు వేయించాలని మిర్యాలగూడ పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకట్‌రెడ్డి అన్నారు. శుర్రారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో గెదేలకు, అవులకు ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ దుర్గారమాదేవి మాట్లాడుతూ పాడి పరిశ్రమను ప్రోత్స హించేందుకు రైతులు వాటికి రోగులు సోకుండా ముందస్తుగా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో అందిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోగువారిగూడెంలో 537 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనుదీప్, జెవిఓ జానిపాషా, జెవిఓ కృష్ణ, విఎఓ నాగరాజు, విఎ శ్రీకాంత్, విఎ సుబాన, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రులు, గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షులు బొడ్డు సోమలింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాల విక్రయం,పట్టించుకోని అధికారులు

## నకిలీ విత్తనాలతో ఇబ్బందులు పడుతున్న రైతు

## నష్ట పరిహారం చెల్లించాలంటూ విజ్ఞప్తి

*ఆత్మకూర్(ఎస్),15మార్చి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కందగడ్ల గ్రామానికి చెందిన ఏర్పుల సైదులు అనే రైతు పొలంలో నకిలి విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆరోపించాడు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేటకు చెందిన సాయిభవ్య విత్తనాల షాపులో సన్నరకం చింట్లు వరి విత్తనాలు కొనుగోలుచేసి 5 ఎకరాలలో సాగు చేశామని తెలిపారు.సన్న రకాల వరి ధాన్యంలో ఆర్ఎస్ఎస్ దొడ్డురకం వరి విత్తనాలు కలవడంతో విత్తనాలు ముందుగా కోతకు వచ్చాయని,సన్నరకాలు ఆలస్యంగా వస్తున్నాయని దీని కారణంగా దిగుబడి అంతరాయం ఏర్పడుతుందని రైతు వాపోయారు.కల్తీ విత్తనాలను అమ్మిన షాపు యజమానికి సమాచారం ఇవ్వగా పరిశీలించి కంపెనీకి సమాచారం ఇస్తానని,తరువాత ఫోన్‌కూడా చేయడంలేదని రైతు ఆరోపించారు.ఈ విషయంపై మండల వ్యవసాయశాఖకు ఫిర్యాదు



చేయగా,వారు కూడా కల్తీ విత్తనాలను పరిశీలించారని,వాస్తవంగా సన్నరకాల్లో దొడ్డురకం విత్తనాలు కలిసినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ విత్తనాలను విక్రయించిన సాయి భవ్య ఎరువుల షాప్‌పై చర్యలు తీసుకొని నష్ట పరిహారం ఇప్పించాలని రైతు సైదులు కోరారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

## పశువులకు టీకాలు వేసిన వెటర్నరీ సిబ్బంది

*పెన్‌పహాడ్,15మార్చి,ప్రభాతవార్త:*

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సామూహిక పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం అందించే టీకాలను పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఇన్చార్జ్ పశువైద్యాధికారి ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్ కోరారు.శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.పశువుల్లో వైరస్‌వల్ల వచ్చే ఈ వ్యాధికి చికిత్స లేదని,టీకాలు ఒక్కటే మార్గమని,నాలుగు నెలలు నిండిన తెల్ల,నల్ల పశువులకు టీకాలు వేయించడం కోసం పశువుల పెంపకందారులు ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని,ఇందుకుగాను ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వచ్చే నెల 14 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో తమ సిబ్బంది ఈ వ్యాధి నివారణకు పశువులకు టీకాలు అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలోని



3121 ఆవులు,10450 గేదెలు ఉననఆనయని వాటన్నింటికీ టీకాలు వేయించడంకోసం పశువుల పెంపకందారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, .ఊనియర్ వెటర్నరీ అధికారి స్వరూప్,గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పుట్టగూడెం ప్రాథమిక పాఠశాల ముగ్గురు టీచర్లకు గాయాలు

## -తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న హెచ్‌ఎం శ్రీధర్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం పుట్టగూడెం గిరిజన తండాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాబోదన చేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులకు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. పుట్టగూడెం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు పి.శ్రీధర్, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, మోహన్‌లు పాఠశాల ముగిసిన తర్వాత తిరిగి ఒకే కారులో ఎప్పటిలాగే ముగ్గురు ప్రయాణిస్తుండగా హైదరాబాద్ సమీపంలోని హయత్ నగర్ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు, రోడ్డుపై అకస్మాత్తుగా వచ్చిన కుక్కలను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన గల కరెంటు స్తంభానికి కారు ఢీ కొట్టింది. దీంతో ముగ్గురు టీచర్లు గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ముగ్గురిని సమీప ఆస్పత్రిలో చేర్పించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీదర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఐసీయులో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఈఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డిలు పరిస్థితులను అడిగి తెలుసుకుని విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఒకే పాఠశాలలో గిరిజన విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా ప్రమాదం జరగడం పట్ల పుట్టగూడెం గ్రామ పెద్దలు ప్రజలు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళన చెందారు. పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఒంటిపూట బడుల ప్రారంభం రోజే ఈ

# యువతి మిస్సింగ్‌పై కేసు నమోదు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

యువతి మిస్సింగ్‌పై కేసు నమోదు అయిన సంఘటన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాదాపూర్ గ్రామానికి చెందిన జూపల్లి భభిత(19) భువనగిరి నవభారత్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నది. ఆమెకు ఈనెల 17వ తేదీన పెళ్లి కుదిరింది. అయితే ఆమెకు ఇష్టంలేని ఫ్రెండ్లి తల్లిదండ్రులు చేస్తున్నారని తీవ్ర మనస్థాపం చెంది 14వ తేదీ నాడు మధ్యాహ్నం తన స్నేహితురాలికి పెళ్లి పత్రిక ఇచ్చి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అమ్మాయి తల్లిదండ్రులు వారి బంధువుల ఇండ్లలో, స్నేహితురాళ్ల వద్ద చుట్టుపక్కల ఏరియాలో వెతికిన ఎటువంటి ఆచూకీ లభించలేదు. అమ్మాయి తండ్రి జూపల్లి బాలయ్య శుక్రవారం ఫిర్యాదు మేరకు తుర్కపల్లి ఎస్‌హెచ్ఓ తక్యుద్దీన్ కేసు నమోదు చేసుకున్నారు. అమ్మాయి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# సూర్యాపేట వార్త

## నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయంటూ రాస్తారోకో

*ఆత్మకూర్(ఎస్),15మార్చి,ప్రభాతవార్త:*



పంట చేతికొచ్చే సమయానికి నీళ్ల అందడం లేదని,వెంటనే పంటలకు నీరందించాలని పెన్‌పహాడ్ మండలం ధర్మా పురం,బ గ్రామాల రైతులు ఆత్మకూర్ ఎస్ మండలం కోటినాయక్ తండా ఎస్ఆర్ఎస్‌పి మెయిన్ కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు.చివ్వెంల మండలం పెన్‌పహాడ్ మండలాలకు నీళ్ల ఇవ్వడంలో అధికారులు రైతులకు సరైన న్యాయం చేయడంలేదని ఆరోపించారు.వెంటనే అధికారులు పంటలు ఎండిపోకుండా నీళ్ల అందేలా చూడాలని డిమాండ్ చేశారు.రైతుల రాస్తారోకోతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో సమాచారం తెలుసుకున్న ఆత్మకూర్ ఎస్ఐ సైదులు సిబ్బందితో వచ్చి రైతులకు సర్దిచెప్పి విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు తోగరు లింగయ్య, సాదే సీతయ్య,కర్ణాకర్, శంకర్,భాస్కరాచారి, వెంకటేశ్వర్లు, అజయ్,శ్రీనులతోపాటు సుమారు 50మంది రైతులు పాల్గొన్నారు.

## యల్లమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### ..మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

*నూతనకల్,15మార్చి,ప్రభాతవార్త:*

సంగినేని యల్లమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి రాంరెడ్డి దావె ాదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన సంగినేని యల్లమ్మ మృతి చెందగా,ఆమె మృత దేహంపై పార్టీ కండువా కప్పి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిం చి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ యల్ల మ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,వారు జీవించి ఉన్నంతకాలం పార్టీకోసం ఎనలేని కృషి చేశారని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్‌కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుదాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, నాయకులు జటంగి గణేష్ యాదవ్, యాస ముత్తారెడ్డి,మహేష్‌రెడ్డి,సామ వెంకటేశ్వర్లు, బత్తిని వెంకన్న, గుగులోతు కృష్ణ నాయక్, మేడిపల్లి అశోక్,పందిరి వెంకన్న, మైనార్టీ నాయకులు ఫజిలుల్లా,తదితరులు ఉన్నారు.



# మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయం

## - ఎంపిపి గూడెపు శ్రీనివాస్

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త*

గ్రామాలలోని ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించడమే ల క్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్‌నగర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విదు ్యత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ ్చయంతో పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంప్రసాద్‌గౌడ్, బూరుగడ్డ మాచవరం గ్రామశాఖ అధ్యక్షులు ఎరగాని భిక్షం, గడ్డం నాగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎరగాని నర్సింహారావు, బత్తిని వీరబాబు, ఎరగాని సైదులు, కట్టబోయిన గోవిందు, రాగం నాగయ్య, చిమట సైదులు, మేకపోతుల నర్సింహారావు, పెండెం మట్టపల్లి, ప్రార్థనబోయిన మల్లయ్య, ప్రార్థనబోయిన గంగయ్య, కందుకూరి నర్సింహారావు పాల్గొన్నారు.



# కొనుగోలు వస్తువుపై విధిగా రసీదులు పొందాలి

## -అదనపు జిల్లా న్యాయమూర్తి కే.మారుతి దేవి



*గుండాల/భువనగిరి ప్రభాతవార్త:*

ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సంక్షేమ చట్టాలు, వినియోగదారులకు ఆపాదించిన చట్టపరమైన హక్కులపై అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా వినియోగదారుల సమన్వయ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కొనుగోలు రూపేనా వినియోగదారుడని, ఆహారం, అవసరాలు, వైద్యం, ప్రతీ దాంట్లో నాణ్యతా లోపముతో ఆరోగ్య పరంగా, ఆర్ధికపరంగా నష్టపోవడం జరుగుతుందని, వినియోగదారుడు కొనుగోలు చేసిన వస్తువుపై రశీదు పొందక న్యాయం పొందలేకపోవడం జరుగుతుందని, వ్యవసాయదారులు తాము కొనుగోలు చేసిన విత్తనాలు, పంటకు ఉపయోగించే రసాయనాలు వారిపై తప్పనిసరిగా రశీదు పొందవలెనని, తద్వారా ఏదేని నాణ్యతా లోపముతో నష్టపోయినప్పుడు కన్స్యూమర్ ఫోరంను ఆశ్రయించి తగిన నష్టపరిహారాన్ని పొందవచ్చునని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య మాట్లాడుతూ.. ఈ సంవత్సరం వినియోగదారుల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని వినియోగదారులకు నిష్పాక్షిక, బాధ్యతాయుతమైన సేవలు అందజేయడం అనే థీమ్ ఎంచుకోవడమైందని, వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా వస్తు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, లేదంటే చట్టపరంగా చిక్కులతో న్యాయాన్ని పొందటం కష్టమని, సైబర్ నేరాలు కూడా ఎక్కువ కావటం నేటి విజ్ఞాన సమాజానికి పెను సవాలు అని, నేటి పరిస్థితులలో ప్రతీదీ వ్యాపార ధృక్పదం కావటం వలన వస్తు వినియోగంలో అనేక కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వినియోగదారుల చట్టం ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని తమ దైనందిన జీవితంలో పాటించి చట్టపరమైన హక్కుల ద్వారా న్యాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, జిల్లా వినియోగదారుల సమన్వయ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి జంపాల అంజయ్య, న్యాయవాదుల సంఘం కార్యదర్శి సిహెచ్.రాజశేఖర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జి.రవీందర్ రెడ్డి, స్వామి, సత్యనారాయణ, ఎజిపికేశవ రెడ్డి, ప్రత్యేక ఎజిపి బాబురావు, సీనియర్ న్యాయవాది పులిమామిడి బాల కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపొందించేలా తోడ్పడాలి

## -స్వీఫ్ నోడల్ అధికారి ఎం.ఏ.కృష్ణన్




*గుండాల/భువనగిరి ప్రభాతవార్త:*

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ఎం.ఎ.కృష్ణన్ క్యాంపస్ అంబాసిడర్లకు సూచించారు. విద్యార్థులను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అబాసిడర్స్‌గా నియమితులైన ప్రిన్సిపాల్, డిపిఎం, ఎపిఎంలకు శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అయిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని, అందుకోసం కళాశాలల్లో విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలియచెప్పేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్క విద్యార్థిని ఓటరుగా నమోదు చేయాలని, అంతేకాకుండా ఎన్నికల రోజున వారంతా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలని కోరారు. డబ్బు, మధ్యం, బహుమతులు ఎన్నికల వేళ ప్రలోభ పెడుతుంటాయని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చుననే విషయాన్ని యువ ఓటర్లకు తెలియచెప్పడం మన కనీస విధి అన్నారు. ఎన్నికలలో జరిగే అక్రమాలపై సి విజిల్ యాప్‌లో ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతందని, ఎంసిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు పకడ్బందీగా అమలు అవుతాయని ప్రజలకు, యువతకు తెలియాల్సి ఉందని అన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిపిఎం, ఎపిఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు నివారణ చర్యలు ప్రారంభం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువ కావడంతో వృద్ధులు, మహిళలు, యువకులపైన దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని, వేల సంఖ్యలో ఉన్న కోతుల గుంపులతో మండల కేంద్రంలో ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మండల కేంద్రానికి చెందిన ముఖ్యమంత్రి సిపిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి మండల కేంద్రంలోని కోతులను పట్టించడానికి సిబ్బందిని ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో మూడు, నాలుగు రోజుల్లో కోతులను పడతారని తెలిపారు. ఈ సమస్య నివారణ కృషి చేసిన అయోధ్య రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉర్సు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం సంగ్య తాండ సమీపంలో హజ్రత్ సయ్యద్ మైబూష్ సుభాని ఛోటా బాబా దర్గాలో ఉర్సు కందురు పండుగ వేడుకలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సోమొల్ల వెంకటేష్, కాంగ్రెస్ మండల ఓబీసీ అధ్యక్షుడు వెంకటేష్, బాలు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

యాదగిరిగుట్ట, భునగిరి, బీబీనగర్, ఆలేరు, రాజపేట, వలిగొండ, తుర్కపల్లి, గుండాల, మెత్కేర్, రామన్నపేట

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

*ఆలేరు ప్రభాతవార్త:*



గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విఫ్, బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మండలంలోని గొలనుకొండ, శారాజిపేట, టంగుటూరు, కొల్లూరు, మందనపల్లి, కందిగడ్డ తండా వల్‌గూడెం, శ్రీనివాసపురం, కొలనుపాక గ్రామాలోలన ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూల.. ఆలేరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. త్వరలోనే అర్హులందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రైల్వే అండర్పాస్ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇచ్చిన మాటకు ఆలేరు ప్రాంతాన్ని త్వరలోనే రెవెన్యూ డివిజన్ ప్రకటన చేస్తామన్నారు. కావాలనే కరెంట్ కట్ చేస్తే విద్యుత్ అధికారులననిలదీయండన్నారు. గ్రామాల్లో కరెంట్ ఎక్కడా పోకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ అశోక్, మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్ గౌడ్, కంద్రాజ్ శివ, మండల కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, కర్రే అజయ్, పర్రె రమేష్, గాజుల దశరథ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ బరిలో సీపీఎం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*




భువనగిరి పట్టణ కేంద్రంలోని వెన్నెల కళాశాలలో శుక్రవారం జరిగిన పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ముఖ్యఅతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఎం పార్టీ బరిలో ఉంటుందని అన్నారు. అదేవిధంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక విద్యార్థి, యువజన, మహిళ, వ్యవసాయ, కూలీ, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, జిల్లా కమిటీ పాల్గొన్నారు.

# 10వ తరగతి ఉత్తీర్ణత అనేది విద్యార్థుల భవిష్యత్‌కు ముందడుగు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త

10వ తరగతి ఉత్తీర్ణత అనేది విద్యార్థుల భవిష్యత్‌కు ముందడుగు ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మట్టపల్లి రవీందర్, జన చైతన్య ట్రస్ట్ సభ్యులు అన్నారు. శుక్రవారం ఎస్ఎస్‌సి పరీక్షల సందర్భంగా ఎన్ఎస్పీ క్యాంప్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్స్ అందించి మాట్లాడుతూవిద్యార్థులందరు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పరీక్షలు రాయాలన్నారు. పదవ తరగతి బ్యాచ్‌లో 9.8 జిపిఏ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి రూ.2 వేలు అందిస్తానని వాసవి ట్రేడర్స్ యజమాని తేలుకుంట్ల శ్రీనివాస్‌అన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పనపరాళ్ల వంశీ, పారా సాయి, శివశంకర్, కాశీ విశ్వనాథ్, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ చీకూరి రాజేష్, గంజి శివ, రాంబాబు, దగ్గుపాటి రమేష్, ప్రధానోపాధ్యాయులు బీరెల్లి



శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాధ దుర్గ, వేమల శ్రీనివాస్, సైదులు(సిఆర్‌పి), బేబీరాణి, అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, పతంజలిశాస్త్రి, సైదా, షమి, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నేరేడుచర్ల వాసవి క్లబ్ నూతన కార్యవర్గం

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త







నేరేడుచర్ల వాసవి క్లబ్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శుక్రవారం వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రకటించారు. అధ్యక్షునిగా గెల్లి లక్ష్మినరిసింహారావు, ప్రధాన కార్యదర్శిగా జూలూరి అశోక్, కోశాధికారిగా తాళ్లూరి శ్రీనివాసులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పిఎస్‌టిలు మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అన్నివర్గాల వారందరికీ సేవలందిస్తూ ఉత్తమ క్లబ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. అంతర్జాతీయ, జాతీయ వాసవిక్లబ్‌లు నిర్ధేశించిన సేవా కార్యక్రమాలతోపాటు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, జిల్లా అధికారులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వనితాక్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మిప్రసన్న, కోశాధికారి గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా సీజన్లవారీగా పశు సంవర్ధకశాఖ ఉచితంగా అందించే టీకాలను ఆవులకు, గేదెలకువేయించి పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. శిబిరానికి తెచ్చిన 19 ఆవులకు, 126 గేదెలకు మండల పరిషత్ వైద్యాధికారి రవినాయక్ టీకాలు



వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ఊట్కూరి సైదులు, నాయకులు పెండెంవారి బాబు,వీ రమాచనేని కృష్ణయ్య, పెరుగు నాగరాజు, తాళ్లూరి శ్రీనివాస్, సిబ్బంది టి.నర్సింహచారి, సబెరా, భాస్కర్, స్వప్న, గోపాలమిత్రలు మెరుగు రామయ్య, జొన్నలగడ్డ సైదులు, భుజంగరావు, సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# బహుజనుల అధికారమే కాన్షీరామ్ లక్ష్యం

### బిఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త

బహుజనులకు అధికారం కల్పించడమే లక్ష్యంగా కాన్షీరామ్ పనిచేశారని బిఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు నవీన్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని బిఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీరామ్ జయంతిని సహృదయ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్‌చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి మాట్లాడుతూ దేశ రాజకీయాలకు దిక్సూచి కాన్షీరామ్ అని పేర్కొన్నారు. బహుజన వర్గాలకు అధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్‌యాత్ర చేపట్టి బహుజన వర్గాలను ఏకంచేసి అణగారిన బహుజన వర్గాలకు అధికారాన్ని అందించి దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించిన ఈ దేశ రాజకీయ దిక్సూచి అన్నారు. అనంతరం 25మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. నూతనంగా పార్టీలో చేరిన నందిపాటి ప్రతాప్‌కునియోజకవర్గ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి కండువా వేసి



పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కర్రి సతీష్‌రెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యడవెల్లి కృష్ణవేణి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, తక్కెళ్ల నాగార్జున, పెద్దపంగ ఉపేందర్, సతీష్, ప్రతాప్, సహృదయ ఆర్గనైజర్ సావిత్రమ్మ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పులగంబండ అంగన్వాడిలో పోషణ్ అభియాన్

నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త



పోషణ్ పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మండలం పులగంబండ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఆర్.సైదమ్మ మాట్లాడుతూ చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పండ్లు, కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని ప్రతిఇంటిలో ఆకుకూరలు, పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించి చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలిశెట్టి శ్రీధర్, ఆయా కమ్లి, ఆశావర్కర్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీలోని అన్ని వార్డులలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.కోటి మున్సిపాల్టీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గెల్లి అర్చన రవి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అన్ని వార్డులలో అవసరం అయిన చోట డ్రైన్లు, సిసిరోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి



నాగేశ్వరరావు, మంగమ్మ, సరిత, రాంగోపి, సౌజన్య, వరలక్ష్మి, గుండా ఫణికుమారి, రాజానాయక్, త్రివేణి, కోట లక్ష్మినర్సింహారావు, కుంట ఉపేంద్ర, విజయలక్ష్మి, అట్లూరి మంజుల, దొంతగాని పద్మ, గాయత్రి, అమరబోయిన సతీష్, ఎరగాని గురవయ్య, అమర బోయిన గంగరాజు, కాంట్రాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గా సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు మార్చి 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, సహస్రన్మామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతిలో ఉత్తీర్ణులై మంచి ఫలితాలు సాధించాలని ఎస్‌టివో కుమారి సావిత్రి అన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. హెచ్ఎం జయవాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీదేవి, ప్రసాద్, విజయలక్ష్మి, దీనారాణి, శైలజ, అరుణకుమారి, శేషగిరి, అన్వేష్, అస్మాముబిన్, వసంతరావు, అశోక్‌రావు, మున్నీబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాలల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్

*తుంగతుర్తి, మార్చి 15 ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాలల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ అన్నారు. శుక్రవారం జరిగిన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. కొన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాట సైదులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎంపీడీవో శేషుకుమార్ మాట్లాడుతూ



మండలంలోని అన్న గ్రామ పంచాయతీలలో రాబోయే వేసవికాలంలో ఎలాంటి సమస్యలు రాకుండా యాక్షన్ ప్లాన్ రూపొందించి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో అన్ని శాఖల అధికారులతో కలిసి మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీటీసీలు, ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

*తుంగతుర్తి, మార్చి 15 ప్రభాతవార్త:*

కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందగా, మహిళ సీరియస్‌గా ఉన్న సంఘటన శుక్రవారం రోజు తుంగతుర్తి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పసునూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గుమ్మడవెల్లి జనార్ధన్ భార్య చంద్రకళతో తుంగతుర్తిలో పనులు పూర్తి చేసుకుని ఉదయం 11గంటల ప్రాంతంలో పసునూరుకు వెళ్లుచుండగా తుంగతుర్తి శివారులోని బండరామారం మూలమలుపు ప్రాంతంలో హైదరాబాద్ నుండి గానుబండ గ్రామానికి కారులో టీఎస్ 15ఎఫ్‌కె 6663 వస్తున్న కార్తీక్ అనే వ్యక్తి నిర్లక్ష్యంతో కారు నడిపి అతివేగంగా కుడివైపు రావడంతో టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న జనార్ధన్ రెడ్డికి ఢీకొట్టగా తలకు, కాళ్లకు, నడుముకు బలమైన గాయాలు కావడం, భార్య చంద్రకళకు కూడా తలకు బలమైన గాయమైంది. ఇరువురిని మెరుగైన చికిత్స కోసం



సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ రిటైర్డ్ టీచం జనార్ధన్(70) మృతి చెందాడు. చంద్రకళ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ప్రైవేట్ దావాఖానాకు తరలించినట్లు బంధువులు తెలిపారు. జనార్ధన్ సమీప బంధువు ఒరిగంటి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండల్ కేసు నమోదు చేసుకుని విచారణ జరపనున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా కారు యజమాని నిర్లక్ష్యంతోనే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు.

# ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

## ...ఎంఈవో బాలాజి నాయక్

*త్రిపురారం,15మార్చి,ప్రభాతవార్త:*

పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఎలాంటి ఒత్తిడిలేకుండా మానసిక ప్రశాంతతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని మం డల విద్యాశాఖ అధికారి ఎం. బాలాజి నాయక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలలో ఈ నెల 18 నుండి వచ్చే నెల 2 వరకు ఉదయం 9:30నుండి మద్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు,ఆ సమయంలో జీరాక్స్ సెంటర్‌లను మూసివేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బంధీగా,పారదర్శకంగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 7 ప్రభుత్వ ,3ప్రైవేటు పాఠశాలలకు చెందిన 394 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు,5 నిముషాల ఆలస్య మినహాయింపు ఇచ్చినట్లు తె లిపారు. మొత్తం 7 పరీక్షలను సిసి కెమెరాల పర్యవేక్షణలో సెల్‌ఫోన్ నిషేధిత ప్రాంతాలుగా పరీక్ష కేంద్రాలను ప్రకటించి,రె వెన్యూ,పోలీస్ అధికారుల సహకారంతో స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.



# పోషక పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం,15మార్చి,ప్రభాతవార్త:*

చిన్నారులు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,కిశోర బాలికలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను విస్తృత పరిచేందుకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.పోషణ్ పక్వాడ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని కంపసాగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చిరు ధాన్యాల వినియోగం,తల్లిపాల ప్రాముఖ్యత,విటమిన్స్ మినరల్స్‌తో కూడిన పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కరుణ,ధనమ్మ,మహిళలు ,తదితరులు ఉన్నారు.



# అంబేద్కర్ భవన్ ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని మిర్యాలగూ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, వేములపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్యలు శుక్రవారం డిమాండ్ చేశారు. ఏడాదిక్రితమే పూర్తయిన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

# తుంగతుర్తి వార్త

# శ్రీస్వయంభు ఆలయమునకు రూ.38 లక్షల 89వేలు రాబడి

## కార్యనిర్వహణ అధికారి కొండారెడ్డి

*మేళ్లచెరువు మార్చి 15 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొ ండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలకు దేవాలయంనకు రూ.38,89,889లు రాబడి వచ్చిం దని తెలిపారు. కానుకల హుండీల ద్వారా రూ.10,48,012లు, దుకాణములు, తైబజార్, దర్శనములకు, కొబ్బరికాయలపాట, లడ్డుప్రసాదములపాట ద్వారా రు. 28,41,877 మొత్తం కలిపి రూ.38,89,889లు రాబడి వచ్చిందని వివరించారు. ఆలయ అభివృద్ధి కార్య క్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, గుగులోతు పద్మ, మామిడి గణేష్, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, భావన వెంకటేశ్వరరావు, పసుపులేటి శంభయ్య, ఉన్నూరు వెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, సుంకరబోయిన చందర్‌రావు, ఉప్పతళ్ల శంకర్, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరిసింహారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, జాతర కమిటీలసభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు

*కొండమల్లేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చెన్నమనేనిపల్లి గ్రామశివారులో శుక్రవారం అక్రమంగా మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకలోడుతో వస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా ఇసుక అవసరమైతే ఆన్‌లైన్ నమాదు చేసుకోవాలని లేదా తహసీల్దార్ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసు_తున్న ట్రాక్టర్ యజమానులకు పోలీస్ వారి తరపున హెచ్చరిక ఏమనగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఇసుక ట్రాక్టర్లతో పాటు యజమానులపై కూడా కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

*కొండమల్లేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*



సజ్జలు, జొన్నలు, రాగులు, తైదలు వంటి చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండాల వరలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామునిగుండ్లతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనంను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, చేపలు, కూరగాయలు, పాలు, పండ్లను ఆహారపు అలవాట్లలో భాగంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, విజయ, సుశీల, కవిత, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శోభన్ బాబుకు సన్మానం

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మాడ్గులపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా జి.శోభన్ బాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ దర్శనం కుమార్, ఊర నరేష్, రాపని మధు తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లిని కరువు మండలంగా గుర్తించాలి

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మాడ్గులపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఉన్నతాధికారులకు నివేదించి మాడ్గులపల్లిని కరువు మండలంగా గుర్తించి సత్వర చర్యలు చేపట్టి కావలసిన నిధులను వెంటనే మంజూరు చేసి మండల ప్రజలను రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి పులెంల శ్రీకర్, మండల నాయకులు జూకూరి నాగయ్య, ఊరుకొండ శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి మాతృ సంస్థలో చేరిన అశోక్

మోత్కూర్, ప్రభాతవార్త:



20 సంవత్సరాలుగా సిపిఐ సంస్థలో పనిచేసిన మాకు బీఆర్ఎస్ సంబంధించిన నాయకుడు చెప్పిన మాయమాటలకు నమ్మి ప్రలోభాలకు లోబడి పార్టీ మారినందున పశ్చాత్తాప పడి తిరిగి సిపిఐ పార్టీలో చేరుతున్నట్లు సీపీఐ సీనియర్ నాయకులు జంగ నరసింహ నిలిగొండ అశోక్ తెలిపారు. శుక్రవారం మోత్కూర్‌లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు మాకు మాయ మాటలు చెప్పి 20 సంవ్సరాలుగా సిపిఐ చేసిన సేవలు మధ్య పెట్టి పార్టీలో చేరినందున ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని బీఆర్ఎస్ పార్టీలో ఉండలేక తిరిగి మాతృ సంస్థలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నపు వెంకన్న, పట్టణ కార్యదర్శి పుల్కర మల్లేష్, గొలుసుల యాదగిరి, చాపల అంజయ్య, పోచం కన్నయ్య, లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు.

## మాంటిసోరి స్కూల్ యాజమాన్యంపై చర్యకు డిమాండ్

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలపై రెండు సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్నప్పటికి స్పందించకపోవడం బాధాకరమని, వెంటనే చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. అధిక ఫీజుల డబ్బుల వసూలే ప్రధాన లక్ష్యంగా, పిల్లల చదువుపై నిర్లక్ష్యం, పలువురిని బదినామం చేసే కార్యక్రమాన్ని కరస్పాండెంట్ దశరథ కొనసాగించడం సబబు కాదన్నారు. పిల్లలని ఇబ్బందులకు గురి చేస్తూ కేవలం డబ్బులు చెల్లించే యంత్రాలుగా తల్లిదండ్రులను చూడడం, సంవత్సరానికి డబ్బులు వసూలు టార్గెట్ పెట్టుకోవడం అదేమిటి అని అడిగిన వారిపై ఆరోపణలు చేయడం దశరథ గౌడ్ కొనసాగిస్తున్నారని అన్నారు.

# చదువు నేర్పిన పాఠశాలకు గుర్తింపు తేవాలి

జిహెచ్ఎం అంబటి అంజయ్య

కట్టంగూర్, మార్చి 15,(ప్రభాతవార్త



విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల కృషికి సార్థకత తీసుకొచ్చే విధంగా ఉన్న ఊరుకు చదువు కున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని కట్టంగూర్ హైస్కూల్ జిహెచ్ఎం అంబటి అంజయ్య విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిహెచ్ఎం అంబటి అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని పూర్తి స్వేచ్ఛగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పూర్తి ఆత్మవిశ్వాసం మనోధైర్యంతో స్వేచ్ఛగా పదో తరగతి పరీక్షలు పదో తరగతి పరీక్షలు రాయాలని సూచించారు. పాఠశాలలో గత ఆరు నెలల నుండి పదో తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక శిక్షణ తరగతులు అలాగే సెలవు రోజుల్లో కూడా ప్రత్యేకతను తరగతులను నిర్వహించడం జరిగిందని విద్యార్థులను పరీక్షలకు హాజరయ్యే విధంగా సంసిద్ధులను చేయడం జరిగిందని ఇంకేమన్నా సందేహాలు ఉంటే విద్యార్థుల ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల అంతర్గత పరీక్షలలోఉత్తమ ప్రతిభను కనబరిచిన 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు మేరీ సుజాత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చిన్న చంద్రయ్య,తెలుగు ఉపాధ్యాయులు చిన్ని శ్రీనివాస్ తదితరులు తమ సొంత ఖర్చుతో చేతి గడియారాలు, రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా బహూకరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపిపి జెల్లా, మాజీ జడ్పీటీసి మాద యాదగిరి

కట్టంగూర్, మార్చి 15,(ప్రభాతవార్త

ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వారికి కావాల్సిన అన్నిరకాల వసతులను కల్పిస్తోందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరిలు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని స్థానిక పశువైద్యశాలలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేసే కార్య క్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధశాఖ ఉచితంగా బయోవేట్ రక్ష వీ వ్యాక్ టీకాలు వేస్తోందని,వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, డాక్టర్ బీక్యానాయక్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్, వైద్యసిబ్బంది సైదమ్మ, రైతులు పాల్గొన్నారు.



**మునుకుంట్లలో...** అదేవిధంగా మండల పరిధిలోని మునుకుంట్లలో సామూహిక గాలి కుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ శ్రావణి ప్రారంభించారు.ఈసందర్భగా 300 నల్లజాతి పశువులకు 54 తెల్ల జాతి పశువులకు వేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రైతులు కడారి మల్లేష్, కడారి అంజయ్య, మల్లేష్, దయాకర్, గోపాలమిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కావటి అంజయ్య పాల్గొన్నారు.

## మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి

..సిడిపివో లావణ్యకుమారి



**చింతపల్లి,15మార్చి,ప్రభాతవార్త:** గర్భిణీలు, బాలింతలు చిన్నపిల్లలు పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని చింతపల్లి ప్రాజెక్టు సిడిపివో లావణ్యకుమారి తెలిపారు.చింతపల్లి మండలం ఐసిడిఎస్ తీదేదు సెక్టార్‌లో బోత్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో,అదేవిధంగా ధైర్యపురి తండాలో సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపివో లావణ్యకుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాలగురించి, వాటి ద్వారా అందే పోషకాల గురించి గర్భిణీ మహిళలు,కిశోరబాలికలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రాగులు,సజ్జలు,కొర్రలు తదితర తృణ ధాన్యాలలో ఐరన్,పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మోతి, జ్యోతి, యాదమ్మ, వెంకటమ్మ, సంతోష, సరిత, జంకు,ఆయాలు జుక్కమ్మ,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ సీసీ రోడ్ల శంకుస్థాపన

మోత్కూర్, ప్రభాతవార్త:



మోత్కూర్ మండలం సదర సాపురం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం సిసి రోడ్లకు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో రాచకొండ బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెల భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ తీగల నరసింహారెడ్డి, గొట్టి వెంకన్న, తీగల నరసింహ, కనకయ్య, దొండ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం 90వ జయంతి వేడుకలు

చింతపల్లి,15మార్చి,(ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలో కాన్షీరాం 90వ జయంతి వేడుకలను బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కాన్షీరాం బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బిసిలకు 27శాతం రిజర్వేషన్లు సాధించిపెట్టిన రాజనీతిజ్ఞుడు, బహుజనుల ఆశా కిరణం అని,ఆయుధ కార్మాగారంలో ఉద్యోగం చేసూనత తన 30వ ఏటనే డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ రచించిన కుల నిర్మూల పుస్తకానికి ప్రేరితుడై దేశంలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారమై లక్ష్యంగా కాశ్మీరునుండి కన్యాకుమారివరకు సైకిల్ యాత్ర చేసి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బహుజన రాజ్యాధికారం తీసుకువచ్చారని,ఒక సాధారణ మహిళఅయిన మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామకే దక్కిందన్నారు. ఎలాంటి పదవులు ఆశించకుండా ఆయన అనునిత్యం దేశంలోని బహుజనుల గురించి ఆలోచించి ,వారికి రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పని చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లాలు,శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



# మురళీకృష్ణుడి అవతారంలో మురిపించిన యాదగిరీశుడు





కొండపై వివిధ ప్రారంభోత్సవాలు చేసిన ప్రభుత్వ విఫ్ ఐలయ్య

వేలాది సంఖ్యలో దర్శించుకున్న భక్తజనం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసిన స్వయంభు శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీస్వామి వారు మురళీకృష్ణుడి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మురళీకృష్ణుడి అవతారంలో ఉన్న శ్రీస్వామి వారిని వేలాదిమంది భక్తజనం దర్శించుకున్నారు. అర్చకస్వాములు నిత్యారాధనల అనంతరం ఉదయం 9.30 శ్రీస్వామి వారిని శ్రీకృష్ణ (మురళీకృష్ణుడి)గా అలంకరించి అత్యంత వైభవంగా ఆలయ తిరుమాఢ వీధులలో ఊరేగించారు. శ్రీస్వామి వారి పల్లకీని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తన భుజాలపై మోసారు. సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం 7 గంటలకు శ్రీస్వామి వారిని పొన్నవాహన సేవలో అలంకరించి ఆలయ మాఢ వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, అర్చకబృందం, పారాయణీకులు, అత్యంత వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పలువురు కళాకారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

**కొండపై వివిధ ప్రారంభోత్సవాలు చేసిన ప్రభుత్వ విఫ్ ఐలయ్య**

శుక్రవారం యాదగిరిగుట్టపై ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య డార్మిటరీ హాల్, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత సభా ప్రారంభం, వేసవికాలం సందర్భంగా నీడ నిమిత్తం షెడ్ నిర్మాణ శంకుస్థాపన, కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకుల సుధాహేమేందర్‌గౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఇతర రాజకీయ నాయకులు, ప్రముఖులు, ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వెబెక్స్ ద్వారా డీఆర్‌డీవో, డీఈవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంఈవోలు, ఏపీఎంలు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తాయన్నారు. ప్రభుత్వం గ్రామాలలో గ్రామ సమాఖ్య పట్టణాల్లో ఏరియా సమాఖ్య అధ్యక్షురాలు ఈ కమిటీలకు అధ్యక్షురాలిగా వ్యవహరిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కమిటీలో సభ్యులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని కమిటీల పదవి కాలం రెండు సంవత్సరాలు అని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని అన్నారు. జిల్లాలో 584 పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాం కుట్టే సామర్థ్యం కల మహిళా సంఘాలను గుర్తించి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. విద్యార్థులకు యూనిఫాంను మొదటి విడతగా మే నెలలో ,రెండవ విడత జూన్ మాసంలో అందజేయాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల పర్యవేక్షణలో జూన్ నాటికి పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు పనులను పూర్తి గావించాలని కలెక్టర్ కోరారు. కమిటీల ఏర్పాటుకై సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు.



పాఠశాలల్లో చేపట్టే పనులకు రూ.1లక్ష వరకు ఎంపీడీవోలు చెల్లించవచ్చునని అన్నారు. ఈ నెల 18 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నందున పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించవద్దని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అందుకు సంబంధించిన నివేదికలను మూడు రోజుల్లో సమర్పించాలన్నారు. గ్రామాల్లో ఉన్న పశువుల తొట్లలో నీరు నింపి పశువులకు త్రాగునీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వెంకటరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేయాలి

**నల్లగొండ, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడంతోపాటు, భూమి కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చుఅని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్లోని ఉదయాదిత్య భవనములో వావ్ ఐటిసి మరియు మారీ నల్లగొండ మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో చెత్తను వేరు చేసే పద్ధతలు ఆ చెత్త ద్వారా ఆదాయాన్ని సంపాదించే పద్ధతులపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చెత్తను వేరు చేయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాల గురించి మున్సిపల్ కార్మకులు రిసోర్స్ పర్సన్స్‌లకు ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పించారు. ఇంత మంచి కార్యక్రామాన్ని నల్లగొండ మున్సిపాలిటీలో మొదలు పెడుతున్నందుకు ఐటిసి ప్రతినిధులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. చాలా మంచి కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తన వంతు పూర్తి సహకారం సమయం కేటాయిస్తానని చెప్పారు. అనంతరం నా చెత్త నా బాధ్యత అనే పేరుతో చెత్తను వేరు చయడం వల్ల కలిగే సానుకూల ప్రభావాలు మరియు ఉపయోగాలతో కూడిన గోడపత్రికను కలెక్టర్ హరిచందనతో కలిసి ఆవిష్కరించారు. చెత్త సేకరించే సమయంలో ఎటువంటి విధానాలు అమలు చేస్తున్నారని మున్సిపల్ కార్మికులను రిసోర్స్‌పర్సన్స్‌ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ప్రస్తుతానికి తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తున్నప్పటికి వాటిని పర్ఫెక్ట్‌గా వేరు చేసి రీసైక్లింగ్ చేయడం వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. చెత్తను సేకరించడం, రిసైకిలింగ్ చేయడంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరం దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని, అక్కడ చెత్తను సేకరించడానికి ప్రతి ఇంట్లో నాలుగు చెత్త డబ్బాలు ఉంచుతారి, ఎక్కడికి అక్కడ గ్రేడింగ్ చేసి రీసైక్లింగ్ చయడంలో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. నల్లగొండ పట్టణాన్ని సైతం దేశంలో నెంబర్ వన్ స్థానం పొందెలా ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకొని కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని మరేష్, నల్లగొండ ఆర్డీవో రవి మరియు తదితరులు పాల్గొన్నారు.






# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు నెలల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాన్య చెల్కలో కోటి 43 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని హంగులతో నిర్మిస్తామని, ఏసీ సౌకర్యాన్ని కలగజేస్తామని అన్ని రకాల జబ్బులకు చికిత్స అందించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే అదనపు నిధులు ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఈ ప్రాంత ప్రజలు చికిత్స కోసం దూరంగా వెళ్ళకుండా ఉన్నచోటే చికిత్స పొందేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్టు ఆయన వెల్లడించారు.

ఆస్పత్రిని పూర్తి హంగులతో నిర్మించేందుకు అవసరమైతే తన నిధుల నుండి 50 లక్షల రూపాయల ఇస్తానని తెలిపారు. ఏ ఆపద వచ్చినా తాను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నానని అవసరమైతే అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు పంపిస్తామని ప్రత్యేకించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దత్తత తీసుకొని మరిన్ని సేవలు అందించేలా చూస్తామని అన్నారు.

అనంతరం మంత్రి నాగార్జున సాగర్ రోడ్‌లో 11 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మరియు పాల్గొన్నారు.

# గొల్ల కురుముల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త :

గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని యాదగిరిగుట్ట మండలం కురుమ సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సుబ్బురు శ్రీనివాస్ అధ్యక్షతన యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వైకుంఠ ద్వారం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ టీడీపీ పార్టీ కోఆర్డినేటర్ రేగుబాల నర్సయ్య మాట్లాడుతూ .. అణగారిన వర్గాల ఆశల నెరవేరే సమయం ఆసన్నమైందని సంచార జాతులైనటువంటి గొల్ల కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల గొల్ల కురుమల పిల్లలకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు అవ్వడమే కాకుండా రాజకీయంగా సామాజికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుందని, కార్పొరేషన్ ద్వారా అందజేసేటువంటి పథకాలను అందింపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గవ్వల నర్సింలు, జిల్లా కురుమ సంఘ కార్యదర్శి కాటూరి



అచ్చయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి మహేందర్, సైదాపురం నంద వెంకటేష్, సంఘ కార్యదర్శి జెట్ట సాగర్, జోగు శంకర్, మైలార్‌గూడెం మండల ఉపాధ్యక్షుడు పర్వతాలు, పలపెల్లి పర్వతాలు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలకిషన్, ఒడ్డు మహేందర్, అర్చన, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సిద్దార్థలతో పది విద్యార్థులకు విడ్కోలు

కొండమల్లేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సాయి సిద్దార్థ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శు క్రవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఘనంగా విడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు అందరిని అలరించాయి. పాఠశాల యజమాన్యం సభ్యులు చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా ఏకాగ్రతతో చదివి మం మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాజు, దుర్గాశంకర్, రమేష్, రాజీవ్, ప్రసాద్, నఫియ, రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల కృషి అభినందనీయం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పాఠశాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తున్న దాతలు అభినందనీయులు అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లాయిపల్లి ప్రధానోపాధ్యాయులు కే.రాధిక అన్నారు. పాఠశాల పూర్వ విద్యా కమిటీ చైర్మన్ కుడుముల యాది రెడ్డి కుమారుడు, పూర్వ విద్యార్థి అయిన కుడుముల సుధాకర్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.లక్ష నగదును అందజేశారు. అమెరికాలో స్థిరపడిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయిన సుధాకర్ రెడ్డి తను చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా గొప్ప మనసుతో ముందుకు రావడం గర్వించదగిన విషయమని కొనియాడారు. అదేవిధంగా సప్తపరిణి గోశాల వారైన సత్యనారాన, ఉత్తరలు రూ.10వేలు ఖరీదైన 9 కుర్చీలను బహుకరించారు. పేద పిల్లలకు ఏకైక దిక్కుగా నిలిచి ప్రభుత్వ పాఠశాలలను దాతలు ఆదుకోవడం, అభివృద్ధికి సహకరించడం అన్ని దానాల్లో కెల్లా గొప్పదానమని విద్యాభిమాని, పాఠశాల శ్రేయోభిలాసి గూడూరు అంజిరెడ్డి దాతలను ప్రశంసించారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్ రెడ్డి, విమలాదేవి, జ్యోతి, ఎల్లయ్య అనురాధ్ కుమార్, సహజీవన్ రెడ్డి, శ్రీదేవి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్య ఫోటోలకు పాలతో అభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని భక్త మార్కండేయ దేవాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్లెక్సీ ఫోటోలకు శుక్రవారం పద్మశాలి సంఘం సభ్యులు ఆవు పాలతో అభిషేకం చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పద్మశాలి సంఘం సభ్యులు ప్రత్యేకంగా పద్మశాలీలకు ఎనలేని గుర్తించి ఇచ్చినటువంటి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకి ఈ సందర్భంగా రాజాపేట పద్మశాలి కులబంధువులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, చంచు నారాయణ, పొట్టబత్తిని వెంకటేష్, నరహరి సకీనాల చిరంజీవులు, ఉపేందర్, భద్రయ్య, రమేష్, రవి, శ్రీను, మల్లేశం, జగన్నాథం, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా ఆడెపు శ్రీనివాస్‌కు నియామకం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆడెపు శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, మోటకొండూర్ మండలానికి ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ధర్మారం, కేశ్యతండ గ్రామంలో 5.17లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు జడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, గ్రామ మాజీ సర్పంచ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు పశువులకు వేయించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో 156 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 15 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత గాలి కుంటు వ్యాధి టీకాలను వేస్తున్నట్లు ఈ అవాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్ రాఘవేందర్, శంషుద్దీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

### ..విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్‌ల పంపిణి

పెన్‌పహాడ్,15మార్చి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 18నుండి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుక్రవారం కింది తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మైలవరపు వెంకన్న జ్ఞాపకర్థం వారి కుటుంబ సభ్యులు పదవతరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో, స్థానిక ప్రధానోపాద్యాయులు నకిరేకంటి రవి మాట్లాడుతూ దాతలు అందించిన సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ మార్కులను సాధించి పాఠశాలకు, ఉపాద్యాయులకు , తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు జమాల్ షరీఫ్‌ఉద్దీన్, రమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో పీడిత వర్గాల రాజ్యాధికార స్వాప్నికుడు త్యాగశీలి మాన్యవార్ కాన్షిరాం 90వ జయంతి పురస్కరించుకొని మోటకొండూర్ మండల కేంద్రంలోని మహనీయ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చౌరస్తాలో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, మోటకొండూర్ మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఆడెపు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కుశంగుల కుమార్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, గంధమల్ల నానీ, వేముల యాదగిరి, విహెచ్‌పిఎస్ నాయకులు భువనగిరి నర్సింగ్ రావ్, ఆడెపు భిక్షపతి, చిట్టిగళ్ల ఉప్పలయ్య, కొంగరి బిక్షపతి, ఆడెపు నరేష్, గంధమల్ల కిష్టయ్య, గంధమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

